నేటి దినపత్రిక
సూర్య
శనివారం
18 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రాణాలు హరించే కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వేసవిలో మద్యం ప్రియులు సారాతో పాటు. కల్లుపై కూడా మక్కువ పెంచుకుని పోతున్నారు. కల్లు ప్రియుల సంఖ్య. భారీగా పెరడంతో కల్తీ చేసి కల్లు విక్రయాలకు కొంతమంది బరితెగిస్తున్నారు. ఈ కల్లులో అత్యంత ప్రమాదకరమైన డైజోఫామ్ రసాయన పదార్థాలను కలుపుతున్నారు. ఈ రసాయనాలను హైదరాబాదు నుంచి తెచ్చి వాడుతున్నారు. కల్తీ కల్లు. తయారు చేయడానికి వాడే రసాయనాలను పంపిణీ చేసేందుకు ఒక ముఠా ఉన్నట్లు తెలుస్తోంది...

నేటి దినపత్రిక సూర్య బ్యూరో గుటూరు జిల్లా

# కల్తీ కల్లు ఆరోగ్యానికి చిల్లు!

**ప్రమాదకరమైన రసాయన పదార్థాలు కల్తీ**
**కల్తీ కల్లు జోరుగా విక్రయం**

అది కల్తీ కల్లు అని తెలుసు.. తాగిన వారి ప్రాణాలు హరిస్తుందని తెలుసు.. అయినా కొంతమంది రాజకీయ నాయకుల అండతో.. అధికారుల నీడలో కల్తీ క.ల్లు అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. హానికర రసాయనాలతో తయారీ కల్లు లో కలిపిజోరుగా విక్రయాలు. చేస్తున్నట్టు తెలుస్తోందిగుంటూరు జిల్లాలో జోరుగా సాగుతున్న ఈ కల్తీ కల్లు వ్యాపారంపై సంబంధిత అధికారులు, ఎక్సైజ్ సిబ్బంది చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయిచాలామంది ఈ కల్తీ కల్లు సేవించి ఆరోగ్యానికి చిల్లు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో తెనాలి డెల్టా ప్రాంతంలో. పెద్ద ఎత్తున కళ్ళు తయారీ జరుగుతుంది. వేసవి కావడంతో మద్యం ప్రియులు కల్లు తాగడానికి. తాటి చెట్ల వద్దకు పరుగులు తీస్తున్నారు.వీర ప్రాంతానికి చెందిన.ఓ సొసైటీ యజమానికి పెద్ద ఎత్తున కల్లు దుకాణాలు ఉన్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం

మిగతా 3వ పేజీలో









## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అధికారులకు ఆదేశం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి, జిల్లా ప్రభరీ అధికారి సాలోమన్ ఆరోక్యరాజ్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి , జిల్లా ప్రభరీ అధికారి సాలోమన్ ఆరోక్యరాజ్, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి తో కలసి పాల్గొన్నారు. జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తు జిల్లాలో 258 గ్రామాల్లో 60 రోజుల్లో, గుంటూరు , తాడేపల్లి మంగళగిరి

మిగతా 3వ పేజీలో



నాసర్ సైదా



## ఆచరణే లక్ష్యంగా.. సామాజిక సాధికారత

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా**

మారుతున్నాయి.. రాజకీయాలు కూడా మారుతున్నాయి... 77 స్వతంత్ర భారతంలో ఎప్పటికప్పుడు రాజీయాలు కొత్తపుంతలు తొక్కుతూనే ఉన్నాయి. మూసరాజకీయాల దగ్గరనుంచి పదవులు కొన్కుఉనే స్థాయి వరకు రాజకీయాలు మారిపోయాయి. ఒకప్పుడు విలువలకు ఓటు వేసే ఓటరు ఇప్పుడు ఎవరు డబ్బు ఎక్కువ ఇస్తే వారికే జై కొడుతున్నారు. ఈనేపథ్యంలో డబ్బు ఉన్నడిదే రాజ్యం అన్న విధంగా రాజకీయాలు తయారయ్యాయి.ఈ తరుణంలో సామాన్యుడికి రాజకీయాలు, పదవులు దూరంగా జరిగిపోయాయి. ఈ క్రమంలో ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారీలకు అంటే సామాన్యులకు పదవులు అందని ద్రాక్షగా మిగిలిపోయాయి. ఏ మార్పు అయినా ఒక్క అడుగుతోనే ప్రారంభం అవుతుందన్న భావనను మాజీ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తీసుకొచ్చారు. మండల వ్యవస్థను ప్రవేశ పెట్టిన ఎన్టీ రామారావు అందుకు తగిన విధంగా బీసీలకు రాజకీయ ప్రాధాన్య కల్పించారు. ఆతరువాత బడుగులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలు,నామినేటెడ్ పదవుల్లో సైతం 50 శాతం రిజర్వేషన్లు ఎస్సీ,ఎస్సీ,బీసీ, మైనార్టి వర్గాలకు పదవులు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా సామాజిక వర్గాలకు సంబంధించి కార్పోరేషన్లు కూడా ఏర్పాటు చేశారు.అందుకుఅనుగుణంగా పదవులను కూడా కట్టబెట్టారు. ఈనేపథ్యంలో వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న సామాజిక కోణాన్ని ప్రతి ఒక్కరి ముందు ఆవిష్కరించాలన్న లక్ష్యంతో సామాజిక సాధికారత యాత్రలు ప్రారంభించారు. ప్రతి సభలలలో ప్రసంగానికి ముందు నా ఎస్సీలు..

మిగతా 3వ పేజీలో

- పల్నాడులో ఎమ్మెల్యేలకు సిఎం జగన్ ఆదేశం
- గురజాల మున్సిఫల్ చైర్మన్‌గా మైనారిటీకి ఇవ్వండి
- ఎక్కడా పొరపాటు జరగ కూడదు
- పల్లెగుంత నాసర్‌సైదాకు డైరెక్టర్‌గా హామీ
- జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైన సిఎం వ్యాఖ్యలు



## రబీలో ఆరుతడి పంటలు వేసుకోవాలి

**కలెక్టర్ సూచన - అపరాల సాగు చేయండి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు , రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగినంతగా లేని కారణంగా రబీలో సాగునీటి సరఫరా జరగదని , రబీలో నీటి అవసరం తక్కువగా వుండే పప్పుధాన్య రకాలైన మినుము, పెసర పంటలను మాత్రమే సాగు చేసుకోవాలని జిల్లాలోని రైతులను కోరుతూ జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం

మిగతా 3వ పేజీలో

## అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం అన్నం నాగ సత్యనారాయణ తల్లి పద్మావతి వంంతి సందర్భంగా 25 మంది యాచకులకు అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్బూరు గ్రామ ఎంపిటీసి యార్లగడ్డ కృపావరం మాట్లాడుతూ.. నిరుపేద మహిళలకు నిత్యావసర సరుకులు, పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, యాచకులకు భోజనం పంపిణీ చేస్తూ అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ సభ్యులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కుమ్మరి దస్తగిరి, సభ్యులు గొట్టం వెంకటేష్, పిక్కిలి రత్తయ్య, పిక్కిలి శివ, దూబగుంట్ల జానికి రామరావు, సెగ్గం వెంకట ఆంజనేయులు, మల్లా వెంకటేశ్వర్లు, ఆరేటి మల్లి పాల్గొన్నారు.

## నగరవనం పనులు సకాలంలో పూర్తి చేయండి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలో చేపట్టబోయే నగరవనం పనులు సకాలంలో పూర్తి చేసేందుకు స్థానిక అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని జిల్లా అటవీశాఖ అధికారి ఎన్ రామచంద్రారావు సూచించారు. ఆయన స్థానికంగా నగరవనంకు కేటాయించిన భూమిలో జరుగుతున్న పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 2కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసే నగరవనం పనులకు కేంద్ర ప్రభుత్వం రూ. 1.40 కోట్ల నిధులు వివిధ పనుల నిమిత్తం విడుదల చేసినట్లు వివరించారు. విడుదల అయిన నిధులతో 2024 మార్చి 11వ తేదిలోపు ఆయా పనులు పూర్తి చేయాలాని సూచించారు. జిల్లా అధికారి వెంట స్థానిక రేంజీ అధికారి సయ్యద్ మహబూబ్, ఎఫ్ఎస్ బి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: ఆర్ఎస్ఎస్ మరియు హిందూ ధర్మ సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ ఆదివారం విజ్ఞాన విహార పాఠశాల ఆవరణలో కార్తీక వన సమారాధన మరియు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వుంటాయని ఆ సంస్థల ప్రతినిధులు సి. హెచ్ సీతారామాంజనేయులు, వెల్లంపల్లి శ్రీరాములు తెలిపారు. ముఖ్య అతిధిగా ఆర్. ఎస్. ఎస్ పెద్దలు కొత్త రామకృష్ణ హాజరవుతారన్నారు. ఉదయం 8.30 గం.నుండి మధ్యాహ్నం 12.30వరకు కార్యక్రమాలు ఉంటాయన్నారు. పాల్గొన్న వారికి లక్కీ డిప్ ద్వారా బహుమతులు ఉంటాయన్నారు. అనంతరం అన్న సంతర్పణం ఉంటుందన్నారు. సంఘ పరివారం తప్పక హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్యాం మోహన్ తదితరులున్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రములో జి.వి



వినుకొండ, మేజర్‌న్యూస్: భవిష్యతు గ్యారంటి కార్యక్రములో భాగంగా విను కొండ మండలంలోని కొప్పుకొండ తండా గ్రామములో మండల పార్టీ అద్యక్షులు మాదినేని ఆంజనేయులు ఆద్వర్యములో నిర్వహించిన కార్యక్రము లో ముఖ్య అతిదిగా పల్నాడు జిల్లా టిడిపి అద్యక్షులు , వినుకొండ మాజీ శాసన సభ్యులు జి.వి.ఆంజనేయులు పాల్గొని టిడిపి ,జనసేన ఉమ్మడి కర్యచారనతో రూపొం దించిన భవిష్యతు గ్యారంటి కరపత్రాలని ఇంటింటికీ వెళ్లి కలసి తెలుగుదేశంపార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిపేస్టోని వివరించారు. జి.వి.ఆంజనేయులు కొప్పుకొండ తండా గ్రామములోని టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమ ములో మాట్లాడు తూ, రాష్ట్రలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రములో అభివృద్ధి ఆగిపో యింది.ఎస్సి ,ఎస్టి,బి.సి. మైనార్టీ లకు కార్పొరేషన్లకు విధులు ఎత్తివేసి అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచి తీవ్ర అన్యాయం చేశారు అని అన్నారు. రాష్ట్రము లో వారి ఎదుగుదలను పూర్తి గా అడ్డుకొని వారికి తీరని ద్రోహం. తెలుగుదేశం హయంలో అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు డ్రైనేజి లు నిర్మాణాలు జరిగాయి అని కాని బొల్లా నియోజ కవర్గం లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు లేదు అని చెప్పు కోవడం తప్ప నియోజకవర్గానికి ప్రత్యేకంగా చేసింది ఏమి లేదు అని ఈ సందర్భ ముగా అన్నారు.రాష్ట్రలో వైసిపి పార్టీ వచ్చిన తరువాత నిత్యావసర ధరలు , జగన్ నాలుగేళ్ల పాలనలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 57 వేల కోట్లకు పైగా భారం మోపారని ఆరోపించారు, ఆర్టిసి చార్జీలు ఎన్నో సార్లు పెంచు కుంటూ పోతూ ప్రజలపై ఎన్నో రకాలుగా భారం మోపుతున్నారు అన్నారు. వైకాపా ప్రభుత్వ రాజకీయ కక్ష, రాక్షస పాలన పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, రానున్న ఎన్నికల్లో సైకో జగన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడతారని అన్నారు. జనసేన, టిడిపి శ్రేణులు కలిసి పనిచేసి ఈ అరాచక వైసిపి పాలనను ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మంత్రు నాయక్ ,ఆకుమలా? ఖాసిం, సినియర్ నాయకులు మక్కేన కొండలు , బోడెపుడి గోవిందరాజు లు,ముత్తినేని ఏడుకొండలు ,మద్దుకూరి రామ బ్రహ్మం,వజ్రాల కృష్ణ రెడ్డి ,కర్నాటి వెంకట రెడ్డి , యాదగిరి రామయ్య,చల్ల ప్రసాద్, కానాల వెంకటే శ్వర రెడ్డి, మేడ వెంకట అశోక్, మాదాల కృష్ణ, మాదాల చిరంజీవి, ఎర్రం రెడ్డి అంజిరెడ్డి, వీరగంధం సుబ్బయ్య. కర్లకుం ట వెంకట నరసయ్య పాల్గొన్నారు.

# పఠనాసక్తి కలిగించడం పెద్దల బాధ్యత

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ స్థానిక శాఖా గ్రంధాల యంలో గ్రంధాలయ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా నాలుగో రోజయిన శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ చిలక లూరిపేట నిర్వహణలో కార్యక్రమాలు జరిగాయి. ఆ క్లబ్ అధ్యక్షులు రావికింది మణి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా ప్రముఖ న్యాయవాది, మాజీ ఎజిపి నక్క కోటేశ్వ రమ్మ పాల్గొని మాట్లాడా రు. పిల్లల్లో పఠనాసక్తి కలిగించే బాధ్యత తల్లి దండ్రులదే అన్నారు. బాల్యంలోనే పుస్తక పఠనం అలవాటు చేయలన్నారు. నైతిక విలువలతో పాటు వ్యక్తిత్వ వికా సం కూడా గ్రంథ పఠనం ద్వారా కలుగుతుందన్నారు. తొలుత గ్రంథాలయ ప్రముఖుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు పర్యావరణం పై చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ మాజీ అధ్యక్షులు పొలిశెట్టి నాగేశ్వరావు, ఎక్కల




దేవేంద్ర రాజేష్, లయన్స్ మహిళ క్లబ్ అధ్యక్షురాలు ఆర్.లీల కీర్తన, ఈదర గోపి చంద్, డా.పివి సుబ్బారావు, దార్ల బుజ్జిబాబు, గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి నాగుల్ మీరా వలి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నేతల బిక్షాటన కార్యక్రమం

మాచర్ల రూరల్, మేజర్ న్యూస్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ గారు పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ పథకాలపై చేస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా బిక్షాటన కార్యక్రమాన్ని మాచర్ల నియోజకవర్గం ఎస్సీ మోర్చా నాయకులు దరిశి విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారి కార్యాలయంలో రాబోయే శాసనసభ సమావేశాలు దళితులకు న్యాయం చేసే విధంగా పలు అంశాలను డిమాండ్ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కునిసేట్టి వెంకటేశ్వర్లు నియోజకవర్గ కన్వీనర్ నాసరయ్య జి పట్టణ అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్ దుర్గి మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు రెంటచింతల మండల ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ సీనియర్ నాయకులు మల్లికార్జున రావు పలువురు ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన వైసీపీకి సాధికార సమితి యాత్ర చేసే అర్హత ఎక్కడిది?

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: బీసీలను మోసం చేసిన వైసీపీకి సాధికార సమితి యాత్ర చేసి అర్హత ఎక్కడిదని సత్తెనపల్లి నియోజకవర్గ బీసీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం నియోజక వర్గంలోని బీసీ నాయకులు ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడారు. సామాజిక సాధికార బస్సు యాత్ర పేరుతో బీసీలను వంచించటానికి వస్తున్న వైసిపి నాయకులు, బీసీలపై జరిగిన దాడులకు, హత్య కేసులకు సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన 34% రిజర్వేషన్ను 24% కు తగ్గించిన వైసిపి ప్రభుత్వం, 16,800 మంది బీసీ నాయకులను ప్రజా ప్రతినిధులుగా కాకుండా అడ్డుకో వడం




జరిగిందన్నారు. దాదాపుగా 26 వేల మంది బీసీలపై తప్పుడు కేసులు పెట్టి వందల మంది బీసీలను హత్యలు చేసి, బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి, బీసీ నిధులను దారి మళ్లించి.... 56 కులాలకు కార్పొరేషన్లు అని పెట్టి ఏ ఒక్క కార్పోరేషన్ చైర్మన్ కు కుర్చీ లేకుండా చేసి, బీసీలను అవమానించిన వైసీపీ ప్రభుత్వం ముందు మా బీసీలకు క్షమాపణ చెప్పి సాధికార సమితి పేరుతో ప్రజల్లోకి రావాలని వారు డిమాండ్ చేశారు. పలనాడు జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్న బోయిన రాఘవరావు యాదవ్, సీనియర్ నాయకులు మారెళ్ళ మల్లేశ్వరరావు, జింకా లోకేశ్వరరావు, రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షు లు వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి మండల బిసి సెల్ అధ్యక్షులు తుమ్మల ఏడుకొండలు, రాజుపాలెం మండల బిసి సెల్ అధ్యక్షులు నల్లగొర్ల నరసింహారావు, మార్కెట్ రాజు, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగుర్ వలి, పీలా సాంబశివరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు ప్రకాశ రావు, సర్వేపల్లి వెంకట్రావు, గణేష్ ఈ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

# ఆచరణే లక్ష్యంగా.. సామాజిక సాధికారత

(మొదటి పేజీ తరువాయి)

నా ఎస్టీలు.. నా బీసీలు..నా మైనార్టీలు..అంటూ ఉపన్యాసాన్ని ప్రారంభించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాటల్లోనే కాదు..చేతల్లో కూడా అదే పంధాను అవబిస్తున్నారు.దీనికి తార్కాణమే పల్నాడు పర్యటనకు మాచర్ల వచ్చిన ముఖ్యమంత్రి గురజాల నియోజకవర్గంకు సంబంధించిన మున్షిఫల్ ఛైర్మన్ పదవి విషయంలో కొన్ని ఆసక్తి కర విషయాలంతు మాట్లాడినట్లు రెండు రోజులు ఆలస్యంగా సమాచారం అందింది.

**ప్రతి విషయంలో సామాజిక కోణం ఉండాలి: ఎమ్మెల్యేలను ఆదేశించిన సిఎం**

ఈనెల 15 వ తేదీన వరికెపూడిశెల శంఖు స్థాపనకు మాచర్ల వచ్చిన ముఖ్యమంత్రి వరికెపూడిశెలకు శంఖు స్థాపన చేసిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అనేక అంశాలను సభలో ప్రస్తావించిన ముఖ్యమంత్రి తమ ప్రభుత్వం సామాజిక సాధికారతను ఏ విధంగా సాధించిదన్న కోణంలో కూడా ప్రసంగించారు. సభ అనంతరం తిరిగి వెళు తున్న క్రమంలో మాచర్ల, గురజాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాలకు చెందిన నేతలను పరిచయం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురజాల మున్షిఫల్ ఛైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డిని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. పరిచయం చేసుకున్న ముఖ్యమంత్రి వెంటనే ఆశక్తి కర వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ప్రశ్నించినట్లు సమాచారం. రెండున్నర ఎమ్మెల్యేగా నీవు ...ఛైర్మన్ కూడా ఒకటే సామాజిక వర్గం అయితే ఎలా..? అంటూ ప్రశ్నించినట్లు సమాచారం. అయితే వెంటనే తేరుకున్న ఎమ్మెల్యే రెండున్నర సంవత్సరాలు మైనారిటీలకు కూడా ఇచ్చామన్నారు. ఐదేళ్ళు మైనారీలకు ఇవ్వవచ్చు కదా..సిఎం ప్రశ్నించినట్లు తెలుస్తోంది. పోలు కుటుంబం పార్టీకి అన్నీ విధాల సహకరించిందని, ఆర్ధికంగా పార్టీకీ వారు చాలా ఖర్చు చేశారని ఎమ్మెల్యే చెప్పుకొచ్చినట్లు తెలుస్తోంది. జరిగిందేదో జరిగింది..ఇంకా ఎంతకాలం పదవి ఉందని అడిగడంతో మరో ఆరు మాసాలు ఉందని ఎమ్మెల్యే చెప్పినట్లు తెలిసింది.ఆరు మాసాలే కదా..? ఎన్నికలు కూడా ఆరు మాసాలే ఉన్నాయి. ఈక్రమంలో వెంటనే ప్రస్తుత ఛైర్మన్ చేత రాజీనామా చేయించి, వెంటనే మైనారిటీలకు ఛైర్మన్ ఇవ్వాలని సిఎం కచ్చితంగా చెప్పినట్లు సమాచారం.దీంతో సామాజికం మాటల్లోకాదు చేతల్లో కూడా ముఖ్యమంత్రి ఈ విధానాన్నే పాటిస్తుండటంపట్ల హర్షం వ్యక్తమవుతోంది.అయితే సిఎం చెప్పినట్లుగా వెంటనే వారిచేత రాజీనామా చేయించాలా..? లేక ఆరు మాసాల తరువాత రాజీనామా చేయించాలా..అనే విషయంపై ఎమ్మెల్యే సంకటస్థితిని ఎదుర్కోవలసి వస్తుంది.

**కార్పోరేషన్ డైరెక్టర్‌గా నాసర్‌సైదాకు సిఎం హామి:**

పల్నాడు పర్యటనకు వచ్చిన సిఎం తిరికి వెళ్ళే క్రమంలో ఎమ్మెల్యేలు నేతలను పరిచయం చేస్తున్న క్రమంలో గురజాల మండలం పల్లెగుంత మాజీ ఎంపిటీసి షేక్ నాసర్ సైదా ముఖ్యమంత్రిని పరిచయం చేసుకున్నారు. రాష్ట్రంలో దూదేకులు అధికంగా ఉన్నారని వారికి రాజకీయ ప్రాధాన్య కల్పించాలని కోరారు. దీనికి స్పందించిన సిఎం మీకు దూదేకుల కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఛైర్మన్ పదవి ఇచ్చాం కదా..అనగానే సర్..పులివెందులకు చెందిన వారికే ఛైర్మన్ పదవి ఇచ్చారని నాసర్ వలి చెప్పడంలో మా నియోజకవర్గంకదా.. తప్పదు. .మీకు డైరెక్టగా అవకాశం కల్పఇస్తామని చెప్పి వెంటనే నాసర్ సదా పేరు రాసుకోవాలని పర్సనల్ సెక్రటరీచెప్పారు. దీంతో నాసర్ సైదా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ధన్యవాదాలు తెలిపారు. ఇదిలావుండగా, ముఖ్యమంత్రి పల్నాడు పర్యటనలో అనేక మ/క్యమైన అంశాలు చోటు చేసుకున్నాయి. వాటికి వెంటనే పరిష్కార మార్టాలు చూపడం, పల్నాడును అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పడం త్వరితగతిన వరికెపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేసి పల్నాడుకు శాశ్వతంగా తాగు, సాగునీటి ఎద్దడి లేకుండా చేస్తానిని హామీ ఇవ్వడంతో ముఖ్యమంత్రిపై ప్రసంసల జల్లు కురుస్తోంది.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

నగరపాలక సంస్థలతో పాటు తెనాలి, పొన్నూరు మున్సిపాల్టీలలో 40 ప్రాంతాల్లో 20 రోజుల్లో సంకల్ప యాత్రను జిల్లాకు కేటాయించిన రెండు ప్రచార వాహనాలు ద్వారా కార్యక్రమాలు నిర్వహించేలా షెడ్యూల్, రూట్ మ్యాప్ రూపొందించటం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 17 పథకాలకు సంబంధిత శాఖ జిల్లా స్థాయి అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమించటం జరిగిందన్నారు. కార్యక్రమం నిర్వహణకు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్ గా అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు సభ్యులుగా 37 మందితో, మండల స్థాయిలో ఎంపీడీవో చైర్మన్ గా మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు 16 మందితో, గ్రామ స్థాయిలో సర్పంచి చైర్మన్ గా సచివాలయ ఉద్యోగులు, ఇతర శాఖల అధికారులు సభ్యులుగా 17 మందితో కమిటీలను ఏ ర్పాటు చేసి కార్యక్రమ నిర్వహణ పై ప్రాథమికంగా శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో జడ్పీ సీఈఓను నోడల్ అధికారిగా నియమించటం జరిగిందని, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం గురించి, కార్యక్రమంలో ప్రజలు పాల్గొనేలా సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల ద్వారా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జె మోహనరావు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఈ బ్రహ్మయ్య, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనరు వెంకటకృష్ణయ్య, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, డీఎంహెచ్ఓ డా. శ్రావణబాబు తదితరులు పాల్గొన్నారు.

# రబీలో ఆరుతడి పంటలు వేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారుశుక్రవారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా నీటి పారుదల సలహా మండలి మరియు వ్యవసాయ సలహా మండలి ప్రత్యేక సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 10.20 టీయంసీ లు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు లో 26.13 టీయంసీ లు, పులిచింతల ప్రాజెక్టులో 10.29 టీయంసీ లు మాత్రమే వినియోగించుకోవడానికి అందుబాటులో ఉన్నాయని, వీటిని త్రాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించనున్నా రన్నారు. అందువల్ల రబీలో నాగార్జున సాగర్ ఆయకట్టుకి, కృష్ణా వెస్టన్ డెల్టా ఆయకట్టుకి సాగునీరు సరఫరా జరగదని ఇరిగేషన్ అధికారులు తెలియజేశారన్నారు. జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంత రైతులు నీటి అవసరం లేని శెనగా, మినుములు కృష్ణా వెస్టన్ డెల్టా ఆయకట్టు రైతులు మినుము, పెసర వంటి పంటలను మాత్రమే సాగు చేసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు , రిజర్వాయర్లలో నీటి లభ్యతపై రైతు భరోసా కేంద్రాల స్థాయిలోనూ , మండల స్థాయిలోనూ వారం లోపు రైతులతో ప్రత్యేకంగా వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు సమావేశాలు నిర్వహించి రబీలో నీటి అవసరం లేని పంటల సాగుపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాగు చేసుకునే మినుము , పెసర పంటలకు అవసరమైన విత్తనాలను రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో వుంచేలా వ్యవసాయ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన వరి కోతలు ముగిసే సమయానికంటే ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అధిక ధరలకు విత్తనాలను వ్యాపారులు విక్రయించకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో నీటి లభ్యతపై ఇరిగేషన్ శాఖాధికారులు తెలిపిన అంశాలను రైతులకు అర్ధమయ్యేలా వివరించి రబీలో సాగునీరు అవసరం లేని పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని , సాగు నీరు అవసరమైన పంటలను సాగు చేసి నష్టపోవద్దని విస్తృత స్థాయిలో వ్యవసాయ , ఇరిగేషన్ శాఖాధికారులు , సలహా మండలి సభ్యులు , ఆదర్శ రైతులు రైతులకు స్పష్టంగా తెలియజేయలన్నారు.

జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎన్. శివరామకృష్ణ మాట్లాడుతూ రబీలో నీటి అవసరం లేని మినుము , పెసర పంటలలో మేలు రకాలను రైతులకు సిఫార్సు చేయడంతో పాటు అవసరమైన విత్తనాలను రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో వుంచేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఏపీఎంఐపీ ప్రాజెక్టు మేనేజరు వజ్రశ్రీ, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజరు జి.లక్ష్మీ, ఏపీ సీడ్స్ జిల్లా మేనేజరు సుబ్బయ్య, ఆత్మ డీడీ రామాంజనేయులు, పశుసంవర్ధక శాఖ జేడి జే. పి. వెంకటేశ్వర్లు , డీడీ కెవీవీ సత్యనారాయణ, ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం రాజకుమారి, నాబార్డు డీడీఎం శరత్, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్తలు , వ్యవసాయ , ఇరిగేషన్ శాఖాధికారులు , జిల్లా నీటి పారుదల సలహా మండలి మరియు వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు ఆరోగ్యానికి చిల్లు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి. రోజుకు 5 వేల నుంచి 6 వేల లీటర్ల కల్లు విక్రయిస్తారు. ఇందులో 80 శాతం కల్తీ. అని ప్నారుఎక్సైజ్ అధికారులకు ప్రతి నెలా రూ.2 లక్షలు మామూళ్లు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు రాజకీయ పలుకుబడితో కొంతమంది అధికారులు కల్లు దుకాణాల వైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శలు వస్తున్నాయి.కొంతమంది ఎక్సైజ్ అధికారులు ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ శాఖలో రింగు మాస్టర్‌లు గా వ్యవహరిస్తున్నారననే ఆరోపణలు ఉన్నాయి. కొందరు కానిస్టేబుళ్లతో ఒక్కో కల్లు దుకాణం నుంచి పెద్ద మొత్తంలో నగదు.వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి ప్రభుత్వ పెద్దల అండతో పొరుగు జిల్లాల్లోనూ ఈయన హవా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పల అది కల్తీ కల్లు అని తెలుసు.. తాగిన వారి ప్రాణాలు హరిస్తుందని తెలుసు.. వ్యసనానికి అలవాటు పడిన ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. కాలకూట విషాన్ని పేదల శరీరాల్లోకి నింపి డబ్బులు దండుకుంటున్నారు. చాలామంది మత్తు పదార్థాలు కలిపిన కల్లు తాగుతూ అనారోగ్యం బారిన పడుతున్నారు. మరికొందరు మానసికస్థితి కోల్పోతున్నారు. మరణాలు సంభవిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో కల్తీ కల్లు మాఫియా రెచ్చిపోతున్నా ఎక్సైజ్‌శాఖ పట్టించుకోవడం లేదు. నియంత్రించాల్సిన అధికారుల్లో కొందరు మామూళ్ల మత్తులో ముగిని తేలుతున్నారు.

**నమూనాల సేకరణ ఏదీ?**

నిబంధనల ప్రకారం ఎక్సైజ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు కల్లు దుకాణాలు తనిఖీ చేయాలి. నమూనాలను ప్రాథమికంగా పరీక్షించడానికి అధికారుల వద్ద మినీ కిట్లు ఉంటాయి. ఎక్కడా నమూనాల ఫలితాలను బయటకు వెల్లడించడం లేదు. పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు మాత్రం హడావుడి చేసి పరీక్షలు చేస్తున్నారు. కల్తీ తేలిన దుకాణాలకు కొంత జరిమానా విధించి చేతులు దులుపుకొంటున్నారు.

**తీవ్ర దుష్ప్రభావం**

డైజోఫాం, క్లోరోహైడ్రెట్ కారణంగా నాడీవ్యవస్థ దెబ్బతింటుంది. ఆలోచనశక్తి తగ్గి మతిమరుపు



వస్తుంది. కాలేయంపై ప్రభావం చూపుతుంది. విచక్షణ కోల్పోతారు. ప్రభుత్వం కల్తీ కల్లును నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలి. సాధారణ కల్లులోనూ శుభ్రత ఉండటం లేదు. చెట్లలోని కొన్ని పురుగుల ద్వారా కల్లులో హానికర బ్యాక్టీరియా చేరి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అనుమతికి మించి ఉమ్మడి జిల్లాలో కల్లు దుకాణాలు. ఉన్నట్లు తెలుస్తోంది బాపట్ల రేపల్లె, తెనాలి పొన్నూరు, పల్నాడు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో అనుమతిలేని కల్లు దుకాణాలు వందల్లో వెలిశాయి. అధికారిక లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో అనేక దుకాణాలు ఉండగా.. అనధికారికంగా కొంతమంది కల్లు దుకాణాలను నడుపుతున్నారు. ఎక్సైజ్ రికార్డులో మూసివేసినట్లుగా ఉన్న దుకాణాల్లోనూ జోరుగా విక్రయాలు సాగుతున్నట్లు తెలుస్తోంది ఎక్సైజ్ నిబంధనల ప్రకారం ఏయే దుకాణం పరిధిలో ఎన్ని ఈత చెట్లు ఉన్నాయి? వాటి నుంచి రోజుకు ఎంత కల్లు ఉత్పత్తి అవుతోంది? అనే వివరాలు పక్కాగా ఉండాలి. ఈత చెట్లకు నంబర్లు కేటాయించాలి. ఎక్సైజ్ అధికారులు కొన్నేళ్ల కిందటి లెక్కల్ని నివేదికలోచూపుతున్నారు

**హైదరాబాద్ నుంచి సరఫరా**

కల్లు కల్తీ చేయడానికి అవసరమైన ప్రమాదకరమైన రసాయనాలను డైజోఫాం, క్లోరోహైడ్రెట్ వంటి హానికర పదార్థాలను హైదరాబాద్ నుంచి తెప్పిస్తున్నట్లు తెలిసింది. గుట్టుచప్పుడు కాకుండా రేపల్లె, బాపట్ల, పొన్నూరు , ప్రాంతాలకు తీసుకొచ్చి అక్కడ్నుంచి ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. క్లోరోహైడ్రెట్ కిలో రూ.25 వేలు, డైజోఫాం కిలో రూ.80 వేలు చొప్పున విక్రయిస్తున్నారని తెలుస్తోంది ఈ రసాయన పదార్థాలను సరఫరా చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ముఠా ఉన్నట్లు సమాచారం. ఇటీవల జిల్లాలో ఆల్ఫ్రోజోలం అనే అత్యంత హానికరమైన మత్తు మందును వినియోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**కల్తీ ఇలా....**

10 లీటర్ల స్వచ్ఛమైన కల్లుకు 150 లీటర్ల నీళ్లు కలుపుతారు. , ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో డిమాండుకు సరిపడా ఈత చెట్లు లేవు. 5 శాతం మేర మాత్రమే స్వచ్ఛమైన కల్లు విక్రయిస్తున్నారు. మిగిలిన 95 శాతం కల్తీనే. వ్యవసాయ తోటల్లో ఎక్కడికక్కడ రహస్య స్థావరాలను ఏర్పాటు చేసుకుని డైజోఫాం, క్లోరో హైడ్రెట్ వంటి నిషేధిత పదార్థాలను కలుపుతున్నట్లు సమాచారం. మొత్తం మిశ్రమాన్ని నీటి తొట్టెలో కలియ తిప్పుతారు. తీపి కోసం శాక్రిన్, నురగ కోసం అమ్మోనియం వంటి రసాయనాలను వాడుతున్నారు. ఉదయం పూట తయారు చేసిన మిశ్రమానికి ఈస్ట్ కలిపి సాయంత్రం వరకు పులియబెడతారు. తర్వాత కల్లుకుండల్లో నింపి చెట్టు నుంచి తీసిన కల్లుగా దుకాణాలకు చేరవేస్తున్నట్లు

**విశ్వసనీయ సమాచారం..**

పొన్నూరు, బాపట్ల. రేపల్లె ప్రాంతాల్లో ఎక్కువగా తెలంగాణ జిల్లాల్లోని నల్గొండ నుంచి వచ్చిన వారు చేరడంతో ఇక్కడ కూడా కల్తీకల్లు తయారు చేస్తున్నట్టు తెలుస్తోంది.

### ఇనాం భూముల పరిష్కారానికి

## కలెక్టర్ కు వినతి పత్రం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ఎండోమెంట్ సర్వీసు ఇనాం భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని, చిరకాలంగా ఉన్న సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ సి.ఆర్. కాలనీ కి చెందిన స్థానికులు శుక్రవారం జిల్లా కలెక్టర్ శివశంకర్ కు వినతిపత్రం అందజేశారు. స్వశక్తి తో 50 ఏళ్ల క్రితం కొన్న ఈ భూములకు గతంలో ప్రభుత్వం లేఔట్ అనుమతి ఇచ్చిందని, అప్పట్లో భవనాలు నివాస స్థలాలు ఏర్పుటు చేసుకోగా 2013 లో 16/2013 ఆక్ట్ ప్రకారం 1956 నుండి జరిగిన అన్ని రిజిస్ట్రేషన్ ఏకపక్షంగా 2016 లో అప్పటి ప్రభుత్వం రద్దు చేసి, నిషేధిత జాబితో పెట్టి క్రయవిక్రయాలు నిలుపుదల చేసిందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే బ్యాంక్ నుండి రుణాలు పొందకుండా చేయడం జరిగిందన్నారు. దీనితో కాలనీ వాసులు మానసిక ఆవేదన చెందడం జరిగిందన్నారు.సమస్య పరిష్కారం కోసం మంత్రి విడదల రజని ని కలవగా , సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లి పరిస్కరం చేస్తామని హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిస్కరం చేస్తామని హామీ ఇచ్చినట్టు కాలనీ వాసులు తెలిపారు. కలెక్టర్ ను కలిసినవారితో పాటు వైసిపి యువనాయకులు విడదల గోపి తదితరులున్నారు.

- రైతు రుణమాఫీపై సుదీర్ఘ కసరత్తు..?
- విధివిధానాల రూప కల్పనలో పార్టీ సీనియర్లు
- సాధ్యా సాధ్యాలపై ఆర్థిక నిపుణులతో సిఎం చర్చలు
- ఇప్పటికే కుటుంబంలో రెండో ఫెన్షన్‌కు పాక్షిక ఆమోదం
- ఇప్పటికే 22ప్ర.గ్రామ కంఠం భూముల పరిష్కారం
- ఎన్నికల యుద్ధం కోసం ఒక్కొక్క అస్త్రాన్ని తీస్తున్న జగన్



### టిడిపి,జనసేన మేనిఫెస్టోకు..

# జగన్ నయా స్కెచ్..

నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా: జగన్ నయా స్కెచ్‌కు శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం అందుతోంది. టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోకు చెక్ పెట్టాలన్న లక్ష్యంతో మరో హామీకి శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం అందులోంది.ఈ ఏడాది వార్షభావం కారనంగా పంటలు సక్రమంగా పండలేదు. దీంతో తెచ్చుఇన అప్పులు తీర్చేందుకు ఇబ్బందులు పడుతోన్న రైతాంగానికి ఊరట నిచ్చే విధంగా రైతు రుణమాఫీకి చేయాలన్న ఆలోచన చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్న వైసిపి అధినేత వచ్చే జనవరి మాసం నుంచి కుటంబంలో మరో ఎన్షన్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం ఉంది. ఈనేపథ్యంలతో ఎన్నికలు మరో 5 మాసాల్లో మాత్రమే ఉన్న తరుణంలో రెండు పార్టీలకు చెక్ పెట్టాలని మరో పాసుపతాస్త్రాన్ని తీయబోతున్న సమాచారం అందుతోంది. 2014లో రైతు రుణమాఫి చేస్తామని వాగ్దానం చేయమని పార్టీ పెద్దలు చెప్పమన్నప్పటికీ ఆర్థిక పరమైన విధానంలో స్పష్టత లేకపోతే నిర్ణయం తీసుకోలేనని జగన్ చెప్పుకొచ్చారు. అయితే రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన టిడిపి రుణమాఫీ చేయలేకపోయింది. దీంతో ఆగ్రహించిన ప్రజలు 2019 లో టిడిపిని ఓటించి వైసిపిని గద్దెనెక్కించారు. అన్నీ సక్రమంగా ఉంటే రైతు రుణమాఫీ వాగ్దానం చేసే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. జగన్ చేసిన వాగ్దాలన్నీ 90 శాతం పూర్తి చేశాడని చెప్పుకుంటున్న తరుణంలో రానున్న 2024 ఎన్నికల్లో రైతు రుణ మాఫీ కి సంబంధించి ఆర్థిక నిపుణులతో చర్చ జరుపుతున్నారు.రైతు రుణమాఫీ చేయాలన్న నిర్ణయంలో భాగంగా ఆర్థిక నిపుణులు పార్టీ సీనియర్ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం అందుతోంది. దీనికి సంబంధించి మేధోమధనం చేస్తున్నట్లు తెలుస్తోంది.అన్నీ సక్రమంగా జరిగితే 2024 ఎన్నిలకల్లో వైసిపి రుణమాఫీని కూడా మ్యానిఫెస్టోలో పెట్టవచ్చన్న ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీంతో ముఖ్యమంత్రి జగన్ వ్యూహాలను పసిగట్టలేక వారికి దిమ్మతిరుగుతోంది. ఇదిలావుండగా, ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న జగన్ చిన్న పాములనైనా పెద్ద కర్రతో కొట్టాలని భావించినట్లున్నారు. అనుకున్నదే తడవుగా ఒక్కొక్క వాగ్దాన అస్త్రాన్ని ఎన్నికల యుద్ధంలోకి దించుతున్నారు. 2019 ఎన్నికలలో విజయం సాధించిన తరువాత ఎమ్మెల్యేలు,పార్టీ సీనియర్లతో ఏర్పాటు చేసిన అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి అప్పుడే 2024 ఎన్నికలకు సంబంధించిన తొలి ఏడాది నుంచే అందరు పనిచేయాలని సూచించారంటే భౌవిష్యత్తు రాజకీయం పట్ల ఎంత వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నాడో అర్థమవుతోంది.ఇదిలావుండగా, 2024 సార్వత్రిక ఎన్నికలు సమయం దగ్గర పడుతున్న కొలది పార్టీలు తమ కార్యక్రమాలను ఉదృతం చేశాయి. ఒక వైపు వైసిపి జగనన్న సురక్ష ద్వార ప్రజల దగ్గరకు వెళుతుండగా, టిడిపి మహిళాశక్తితో మహిళలను తమవైపుకు తిప్పుకోవాలని చూస్తున్న తరుణంలో నియోజకవర్గాలలో మహిళాశక్తి పేరిట సభలు నిర్వహిస్తున్నారు. వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు గడపగడపకు ప్రభుత్వం , జగనన్న సురక్ష వారు కూడా బిజీ ఉన్నారు. ఇప్పటికే అనేక అంశాలను పరిశీలించిన అనంతరం ఆర్థిక పరమైన అంశం కాబట్టి ఆర్థిక నిపుణులతో కూడా సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా పార్టీ సీనియర్ నేతలతో సప్రదించి తుది నిర్ణయానికి రావాలని భావిస్తున్నా రు. ఇందులో భాగంగా అవసరమైతే రానున్న ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందు పరిచే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## మరమ్మత్తులకు నోచుకోని గుంతల రోడ్లు: మాజీ ఎమ్మెల్యే



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజ వకర్గంలోని బెల్లంకొండ నుంచి అమరావతి వరకు ఉన్న గుంతల్లో ఆర్ ఆర్ బి రోడ్డు ఉందన్న విషయం వైకాపా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు విస్మరిచారని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. బెల్లంకొండలో ఆయన ప్రధాన రహదారిలో అద్వాన స్థితిలో గుంతలు పడి ఉన్న ప్రధాన రహదారులను పరిశీలించారు . తెదేపా ప్రభుత్వ హయంలో 2.6 కోట్లతో బెల్లంకొండ నుంచి న్యూ చిట్యాల వరకు ఆర్ ఆర్ బి రహదారిని వేశామని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుంచి ఈ రహదారులు కనీస మరమ్మతులకు కూడా నోచుకోలేదని అన్నారు. ఈ మార్గంలో ప్రయాణమంటే ప్రజలు హడలెత్తిపోతున్నారని, నిత్యం ప్రమాదాలతో క్షతగాత్రుల ఆర్తనాదాలు వింటూ ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారని మండి పడ్డారు. నాలుగేళ్ల పాలనలో రోడ్లపై తట్ట మట్టి వేయడం చేతకాని ప్రభుత్వం ఎందుకని అసహనం వ్యక్తం చేశారు. రోడ్లపై గుంతలు ఉండటం సహజమని కాని వైకాపా పాలనలో గుంతల్లో రోడ్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. నాలుగున్నర ఏళ్ల పాటు మిన్నకుండి ఇప్పుడు ఆరు నెలల్లో వరికపూడిశెల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం. కేవలం ఓట్లు దండుకునేందుకు జగన్ ఎత్తుగడ అని ప్రజలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు షరీఫ్ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా

# అవగాహన సదస్సు..!!

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు నిమోనియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం చిన్నపిల్లలు నిమోనియా బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పిల్లల వార్డులో, ప్రస్తుత విభాగాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి గీతాంజలి, హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త రామకృష్ణ మాట్లాడుతూ.. చిన్నపిల్లల్లో నిమోనియా లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్ని సంప్రదించాలని, అలా చేయటం వల్ల ప్రాణాలు కాపాడవచ్చు అని, ఇలాంటి సదస్సులు ఏర్పాటు చేయడం వల్ల తెలియని వారికి అవగాహన ఏర్పడి ఇబ్బందులు జరగకుండా చూసుకుంటారని తెలియజేశారు.



డాక్టర్ గీతాంజలి మాట్లాడుతూ... ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా గవర్నమెం ట్ హాస్పిటల్‌లో చిన్న పిల్లలను, గర్భిణీ స్త్రీలకు అవగాహన పెంచడం వల్ల వ్యాధిని ఆదీ లోనే అరికట్టవ చ్చని, అలా చేయడం వల్ల నిమోని యా లక్షణాలు ఉంటే చిన్న చిన్న మందులు వాడుకుంటేనే సరిపోతుంది. తెలియజేశారు. ఆ తర్వాత ఆమె హాస్పటల్ మొత్తం తిరిగి చూసి హాస్పటల్ ఎంతో అభివృద్ధి చెందిందని, పారిశుద్ధ్యం, నిర్వహణ కార్పొరేట్ హాస్పిటల్స్ స్థాయిలో ఉన్నాయని, ఇలానే అన్ని హాస్పిటల్స్ ఉంటే ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్లే వారు తక్కువైపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరెంటెంట్ లక్ష్మణరావు, ఆర్ ఎంఓ శోభారాణి, పీపీ యూనిట్ వైద్యాధి కారి నాగ పద్మజ, డాక్టర్ అనూష, గైనకాలజిస్ట్ సుజాత, పిల్లల డాక్టర్ ప్రేమ, నర్సిం గ్ సూపరెంటెంట్ రాధ, హెడ్ నర్స్ వెంకటేశ్వరమ్మ, ఎంబీఏస్సీ స్టాఫ్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ జరగనున్నట్లు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శారద తెలిపారు. శుక్రవారం జడ్జి శారద మాట్లాడుతూ కక్షిదారులు లోక్ అదాలత్ వేదికను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీ పడదగిన సివిల్, క్రిమినల్, భరణం, గృహహిం స, బ్యాంక్ లిటికేషన్ వంటి కేసులను ఈ వేదికపై పరిష్కరించుకోవచ్చున్నారు. రాజీకి ముందుకొచ్చిన వారు వారి కేసు వివరాలను ముందుగానే మండల న్యాయ సేవా కమిటీ సభ్యులకు లేదా సమీప పోలీస్ స్టేషన్లలో ముందుగానే సమాచారం అందించాల్సి ఉందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా నాగుల చవితి ఉత్సవాలు

నాదెండ్ల,మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం లో ఉన్న నాగేంద్ర స్వామి దేవస్థానం పుట్టవద్ద శుక్రవారం నాగుల చవితి పర్వదినం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండే మహిళ భక్తులు విశేషంగా పాల్గొని పుట్టలో పాలు పోశారు. లక్ష్మినారాయణ చెట్టుకు పూజలు నిర్వహించారు..ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్.సుధాకర్ మాట్లాడుతూ సాయంత్రం భజన, కోలాటం ప్రదర్శన ఉంటుందన్నారు. భక్తులు విరివిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వున్నారు.



## హోరెత్తిస్తున్న మైకులు

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి వ్యాపారులు,చిరు వ్యాపారులు పోటా పోటీగా మైకులు పెట్టి ప్రజల చెవులకు దడ పుట్టిస్తున్నారు. పట్టణం లోని జానపాదు రోడ్డులోని కారంపూడి బస్టాండ్,టింబర్ డిపోల సెంటర్, హాస్పిటల్స్ సెంటర్ల వద్ద వ్యాపారులు మైకులు పెట్టి హోరెత్తిస్తున్నారు. కొబ్బరి నీళ్ళ,కూరగాయల,చికెన్ పకోడీ,చికెన్ షాప్‌ల వ్యాపారులు మైకు లు ఏర్పాటు చేసుకుని రికార్డింగ్ చేసి ఆఫర్ల పేరుతో పెద్ద ఎత్తున సౌండ్‌లు పెట్టి ప్రజల చెవులు చిల్లులు పడేలా హోరెత్తిస్తున్నా రు.పాదాచారులు,ద్విచక్ర వాహన దారులు,బస్సు స్టాప్‌లో బస్సు కోసం వేచి ఉన్న ప్రయాణికులు ఈ ధ్వని కాలుష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయలేని అసమర్థ ప్రభుత్వం : మన్నవ మోహన కృష్ణ



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యాసంవత్సరం పూర్తిచేసుకున్నవారికి యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వడంలేదనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన కృష్ణ విమర్శించారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా విద్యార్థి, తల్లి జాయింట్ అక్కౌంటు కావాలంటూ మెలిక. పెట్టడంతో తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఫీజులు బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు అని ఆయన ప్రభుత్వానికి హితవు చెప్పారు. విద్యాసంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.1650 కోట్లు పెండింగ్‌లో ఉంచడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులని పరీక్షలు రాయనీయడంలేదు. ఇలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చదువు పూర్తయిన విద్యార్థులకు మార్కులలిస్టులు, ఇతర సర్టిఫికెట్లు జారీని నిలిపివేయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు.. పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలకి హాజరయ్యే విద్యార్థులు సర్టిఫికెట్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులు పరీక్షలకి దూరం అవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలు దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. 2020-21లో బకాయి రూ.600 కోట్లను చెల్లించేది లేదని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు, 2022-23లో నాలుగో టెర్మ్ ఫీజులు రూ.600 కోట్లు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. నాలుగేళ్లుగా పీజీ కోర్సుల బకాయిలు రూ.450 కోట్లు పెండింగ్‌లో ఉంది. టిడిపి ప్రభుత్వ హయాంలో పీజీ కోర్సులకి ఫీజులు చెల్లించగా, వైసిపి ప్రభుత్వం వచ్చాక నిలిపి వేయటం ఏమిటని ఆయన ధ్వజమెత్తారు విద్యా దీవెన, వసతిదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న మీరు ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాదీ సకాలంలో విద్యార్థుల ఫీజురీయింబర్స్ మెంట్ చేయలేదన్నారు ఫీజులు చెల్లించాలంటూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థులు, వారి తల్లి దండ్రులు ఆందోళనలో ఉన్నారు. ఫీజులు కట్ట లేదని కొన్ని కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకి గురిచేస్తున్నాయి. కేంద్రం ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకి ఇస్తున్న 60 శాతం ఫీజు ఏ లెక్కలోనా చూపకుండా మీరే విద్యాదీవెన ఇస్తున్నట్టు చేస్తున్న ప్రచారం ప్రజల్ని మోసగించడమే. కొత్తగా విద్యా దీవెన డబ్బులను విద్యార్థి, వాళ్ల తల్లి జాయింట్ అక్కౌంటులో వేస్తామంటూ మెలిక పెట్టడం విద్యార్థుల్ని మరింత ఇబ్బందులు గురిచేసే ప్రహసనం. విద్యాదీవెన, వసతి దీవెన అంటూ పేర్లు పెట్టి, విపరీతంగా ప్రచారం చేసుకోవడం తప్పించి..జరిగిన మేలు శూన్యం. మొండివైఖరి, ప్రచారార్భాటాలు మాని అర్జంటుగా ఫీజు రీయింబర్స్మెంట్ పాత బకాయిలు, ప్రస్తుత విద్యాసంవత్సరం ఫీజులు చెల్లించాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

# వెస్ట్ ట్రాఫిక్ సిఐ గా శ్రీనివాసరావు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు వెస్ట్ విభాగం ట్రాఫిక్ సిఐగా శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సిఐగా పనిచేస్తు న్న అక్కేశ్వరరావు మార్టూరు సిఐగా బదిలీ అయ్యారు. ప్రస్తుతం శ్రీనివాసరావు ఎస్ టి, ఎస్ సి సెల్ సిఐ గా ఉన్నారు. ఇటీవల ఆయ న సీఐగా పదోన్నతి పొందారు. స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తారని సిఐ తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వైకాపా ప్రభుత్వం



పెదకాకాని మేజర్ న్యూస్ : విద్యకు పెద్దపీట వేసామని నాలుగున్నర సంవత్సరాల్లో అద్భుతాలు సృష్టించామని చెప్పుకునే వైకాపా ప్రభుత్వం ఫీజులు బకాయి పెట్టి విద్యార్థులతో చెలగాటమాడుతుండటం దేనికి నిదర్శనమై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద కాకాని శివాలయం మాజీ చైర్మన్ ఆలపాటి సత్యనారాయణ ప్రశ్నించారు విద్యా సంవత్సరం మొదలై నెలలు గడుస్తున్న విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారిందని తెలిపారు డిగ్రీ పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు 1650 కోట్లు పెండింగ్ లో ఉంచడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలు రానీయడం లేదని చదువు పూర్తి అయిన విద్యార్థులకు మార్కు లిస్టులు ఇతర సర్టిఫికెట్లు జారిని నిలిపివే శాయని అన్నారు పై చదువులు ఉద్యోగ పరీక్షలు ఇంటర్వ్యూలకు మార్కుల లిస్టు ఇతర సర్టిఫికెట్లు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులకు పరీక్షలకు దూరం అవుతున్నాయని లక్షలాదిమంది విద్యార్థులు ఆందోళన దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఫీజులు విడుదల చేయాలన్నారు విద్యా దీవెన వసతి దీవెన ద్వారా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేస్తున్నామని ప్రచారం చేస్తున్న వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నరేళ్ళలో ఒక్క ఏడాది కూడా సకాలంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ చేయలేదన్నారు ఫీజులు చెల్లించాలంటూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు కొత్తగా విద్యా దీవెన డబ్బులను విద్యార్థి వాళ్ళ తల్లి జాయింట్ అకౌంట్లో వేస్తామంటూ మెలిక పెట్టడం విద్యార్థులను మరింత ఇబ్బందులు గురిచేసే కార్యక్రమం అని అన్నారు విద్యా దీవెన వసతి దీవెన అంటూ పేర్లు పెట్టి విపరీతంగా ప్రచారం చేసుకోవడం తప్పించి జరిగిన మేలు శూన్యం అని అన్నారు మొండి వైఖరి ప్రచార ఆర్భాటాలు మాని తక్షణమే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పాత బకాయిలు ప్రస్తుత విద్యా సంవత్సరం ఫీజులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నగర కమిషనర్‌ని కలిసిన జిల్లా మహిళా ఉద్యోగ సంఘ నేతలు

గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కొత్తగా ఎన్నికైన గుంటూరు జిల్లా మహిళా విభాగం నేతలు గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరి ని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా సంఘం నేతలు పలు అంశాలను కమిషనర్ దృష్టికి తెచ్చారు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నందు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులలో సస్పెన్షన్ కు గురైన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కమిషనర్ను కోరారు. వారికి సంబంధించిన ఎంక్వయిరీ పెండింగ్ ు లో ఉంచి, విధుల్లో తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. అలాగే కొత్తగా ఎన్నిక కాబడిన మహిళా సభ్యులు మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరి గారిని కలసి విదేశీ పర్యటన దిగ్విజయంగా ముగించుకుని వచ్చిన శుభ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా సంయుక్త కార్యదర్శి కోట సాహెబ్ , నగరశాఖ సంయుక్త కార్యదర్శి ఎల్.భరత్ కుమార్, గుంటూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎల్ పద్మావతి, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమిత్రాదేవి, జిల్లా కోశాధికారి టి శేషు కుమారి, జిల్లా ఉపాధ్యక్షురాలు లలిత కుమారి, సంధ్యా రాణి,జిల్లా సంయుక్త కార్యదర్శి రమణి, అనిత తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీని నమ్మలేం : కేసన

## కల్లబొల్లి మాటలతోనే కాలయాపన

## కులగణన చేయడంలో భయమెందుకు..?




మంగళగిరి మేజర్ న్యూస్: బీసీల అభ్యున్నతి కోసం ఉన్న అవకాశాలు, ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వమే అడ్డుకుని అణగదొక్కుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. మంగళగిరి కార్యాలయంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్ అధ్యక్షతన ముఖ్య నాయకులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో కొనసాగిన ప్రభుత్వం, బిసి వ్యక్తి ప్రధాన అయి ఉండి బీసీ వర్గాల అభ్యున్నతికి ఏం సహకరించారో చెప్పాలని ప్రశ్నించారు. కనీసం కులగణన చేయాలని ఏడు దశాబ్దాలు నుంచి బీసీ సంఘాలు పోరాడుతుంటే గత ఎన్నికల ముందు 2018లో రాజనాథ్ సింగ్ కులగణనకు అనుకూలంగా చేసిన ప్రకటన కార్యచరణకు నోచుకోలేదన్నారు. 2021 సెప్టెంబర్ 23న భాజపా కులగణన తమ విధానం కాదని సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయటం బీసీలను మోసం చేయడం కాదాని ఆయన ప్రశ్నించారు. వారి తప్పలను కప్పిపుచ్చుకునే విధంగా రానున్న ఎన్నికలలో కల్లబొల్లి కబుర్లు చెబితే బీసీలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు హక్కులు కల్పించి అమలు చేయడం భాజపా ప్రభుత్వానికి ఇష్టం లేదాని సూటిగా ప్రశ్నించారు. కులగణన చేస్తే భాజపాకు వచ్చిన నష్టమేమిటో చెప్పాలని నిలదీశారు. కులం తరతరాల సామాజిక పరిస్థితి అని చెప్పే భాజపా ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు భయపడుతుందో బీసీలు ఆలోచించే పరిస్థితిలో ఉన్నారన్నారు. అందుకే బీజేపీ పాలనను బీసీలు అనుమానిస్తున్నారన్నారు. 28 పార్టీలతో ప్రతిపక్ష కూటమి 2024లో ఎన్నికల కు బలంగా ఉండటంతోనే ఇప్పుడు కల్లబొల్లి ప్రకటనలను మోదీ చేస్తున్నారన్నారు. మహిళా బిల్లు రిజర్వేషన్ సబ్ కోటా లేకుండా చేసి బీసీలను భాజపా ప్రభుత్వం ఎందుకు మోసం చేసిందన్నారు. అగ్రకులాల మహిళలకు మాత్రమే ఎందుకు కొమ్ము కాస్తుందో బీసీలు ఆలోచిస్తున్నారన్నారు. పూర్తి సమగ్రమైన బిల్లు అమలకు ఎందుకు ప్రకటించటం లేదో కేంద్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. ప్రొఫెసర్ కనకారావు లాంటి మేధావులు ఇలాంటి విషయాలను ఎందుకు గుర్తించలేకపోతున్నారో అర్థం కావటం లేదన్నారు. బీసీలకు అనుమానం రావడం సహజమే కదాన్నారు. బాజపా అధికారం లేని రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా చేస్తామని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లిమహేష్, జిల్లా కో-ఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్ , నియోజకవర్గం అధ్యక్షులు ఉడత శ్రీనివాస్ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ, మంగళగిరి పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ధనుంజయ్, నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ తిరువీధుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి శాఖ గ్రంథాలయంలో పద్యాల పోటీలు



తాడేపల్లి మేజర్ న్యూస్ : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తాడేపల్లి శాఖ గ్రంథాలయంలో నాలుగో రోజు ఉదయం 10 గంటలకు తెలుగు పద్యాల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సబ్ జూనియర్స్, జూనియర్స్ మరియు సీనియర్ విభాగంలో అరవింద స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్, జిల్లా పరిషత్ ఎలిమెంటరీ స్కూల్, శ్రీ భగవాన్ స్కూల్ మరియు రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు మొత్తం 90 మంది వరకు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా శ్రీమతి బి లక్ష్మీ పద్మావతి గారు, శ్రీమతి పి రాధిక గారు, శ్రీమతి జె విద్యుల్లత గారు మరియు శ్రీ సిహెచ్ రమేష్ గారు వ్యవహరించారు. మీరు మాట్లాడుతూ అంతరించిపోతున్న తెలుగు భాష, తెలుగు పద్యం మరియు తెలుగు కవితలు ఇలాంటి కార్యక్రమాలు పెట్టడం వల్ల మరలా పునర్జీవం వస్తుందని పేర్కొన్నారని గ్రంథాలయ అధికారి షేక్ నాగూర్ భాష తెలిపారు.

# ఎన్నాళ్ళీ... దళితుల సంహార యాత్ర ?

## వైసిపికి అమరావతి బహుజన ఐకాస బాలకోటయ్య ప్రశ్న

తుళ్లూరు మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వ పాలనలో నాలుగేళ్ళ నుంచి దళితుల సంహార యాత్ర జరుగుతూనే ఉందని, రాష్ట్రంలో ఏదో ఒక చోట దళితుల ఆర్త నాదాలు వినబడకుండా, రక్తపు మరకలు అంటకుండా వైసీపీ పాలన లేదని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. చరిత్రలో బకాసురుడు అనే రాక్షసుడు ఇంటికొకరి చొప్పున మాత్రమే భుజిస్తే, వైకాపా ప్రభుత్వం రోజుకు మూడు హత్యలు, ఆరు అత్యాచారాలతో పాలన చేస్తుందని ధ్వజమెత్తారు. పదిమందిని కాటేసిన పాము ఆఖరికి తన పిల్లలను కూడా కాటేసుకుంటుందన్నట్లు, హెూం మంత్రి ఇలాకాలోనే వైసీపీ కార్యకర్త బొంతా మహేంద్ర ప్రాణాలను కూడా తీశారన్నారు. రక్షించాల్సిన పోలీసులు భక్షణ వ్యవస్థగా మారినట్లు చెప్పారు. దళితులు చనిపోతే, ప్రభుత్వం డబ్బులు ఇస్తే, సరిపోతుందిలే అనే దుర్మార్గమైన వైఖరిని ప్రవేశ పెట్టిందన్నారు. హత్యలకు, అత్యాచారాలకు, అవమానాలపై కఠిన చర్యలు తీసుకోకుండా, తులమో, ఫలమో ఇచ్చి చేతులు దులుపు కోవటం చేతకాని పాలనకు నిదర్శనం కాదా? అని దుయ్యబట్టారు. నర్సీపట్నంలో డాక్టర్ సుధాకర్, నంద్యాలలో అబ్దుల్ సలాం, గోప్తాడులో బాల నరసింహులు, కోనసీమలో ప్రగడ శ్రీకృష్ణ భగవాన్, శ్రీకాకుళంలో కోన వెంకట రమణ, గుంతకల్లులో ఖాజావలి, కంచికచర్లలో ఎం. రాజశేఖర్ రెడ్డి, పరవాడలో ఆర్మీ ఉద్యోగి సయ్యద్ ఆలీ, విశాఖపట్నంలో ఎర్ని బాబు, కాకినాడలో డాక్టర్ ఆనంద కుమార్, చాగల్లులో వడ్డి వెంకట ప్రసాద్, సీతారాంపురంలో శిరోముండనం వర ప్రసాద్, కొవ్వూరులో బొంతా మహేంద్ర సంఘటనలు వైసీపీ పోలీసు వ్యవస్థకు సాక్షీ భూతాలుగా నిలిచాయన్నారు. దళితుల ప్రాణాలను హరించే దోషుల ఆస్తులను జప్తు చేసే చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నేరగాళ్ళ గుండెల్లో వణుకు పుట్టించనంత వరకు దళితులపై ఏ దాడులనూ అరికట్టలేరని తెలిపారు. ఏపీలో జరిగిన మొత్తం సంఘటనలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తి చేత విచారణ సంఘాన్ని నియమించాలని కోరారు. దొమ్మేరు సంఘటనకు నైతిక భాధ్యత వహించి హెూం మంత్రి తానేటి వనిత పదవికి రాజీనామా చేసి విలువలకు పట్టం కట్టాలని బాలకోటయ్య డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు పలు పోటీలు నిర్వహణ



చేబ్రోలు, మేజర్ న్యూస్ : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చేబ్రోలు మండలం వేజెండ్ల శాఖా గ్రంధాలయం లో పలు కార్యక్రమాలు జరిగా యి గ్రంధాల అధికారి డి శివ నాగేశ్వరావు. ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు స్థానిక జడ్పిహెచ్ స్కూల్ ఆవరణంలో నిర్వహిం చారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారి మాట్లాడుతూ గ్రంథ పఠనం వల్ల విద్యార్థులు మేధస్సు పెంచుకోవచ్చు తెలిపారు.

# సమాజంలో ఉన్న సమస్యలు పరిష్కారం కోసమే ఐక్యత విజయపదం యాత్ర

తాడేపల్లి మేజర్ న్యూస్ : సమాజంలో వున్న సమస్యల పరిష్కారం కోసమే నిర్వహిస్తున్నట్లు ఐక్యత విజయ పదం యాత్ర పదం యాత్ర నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. జులై 23 న తడ నుండి ప్రారంభించిన యాత్ర నేటికీ 15 వందల కిలోమీటర్స్ కు తాడేపల్లి చేరుకుంది. సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదలకు అవసరం అయిన కూడు, గూడు, గుడ్డ, తీరని అవసరాలు గా మారాయనీ ఆయన అన్నారు. గతంలో అధికారి గా కొంత వరకు అవసరాలు తీర్చే అవకాశం వచ్చిందన్నారు. ఈ యాత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి పేదల సమస్యలపై అధ్యయనంతో పాటు ఒక పరిస్కార మార్గాన్ని చూపించాలి, అవసరం అయితే పోరాడా లన్నారు. రాజకీయాలతో సంబంధం లేదు ఇది నా వ్యక్తి గత యాత్ర మాత్రమే నన్నారు. సమస్యలు పై చైతన్యం తీసుకొని వచ్చేందుకే ఈ యాత్ర అన్నారు. నిర్మాణాత్మక ప్రయత్నం అందు కొసం మనందరం ఏకం కావాలనీ కోరారు. మాలక్ష్యం కోసం అటు (స్వేరోస్) ఆర్ యస్ ప్రవీణ్ కుమార్, (ఎయిమ్) అంబేద్కర్ ఇండియా మిషన్ పీవీ సునీల్ కుమార్ లాంటి వారితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ మాతో కలసి రావాలని కోరుకుంటు న్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ఆటంకపరిచే అధికారులపై చర్యలు తప్పవు : కిలారి వెంకట రోశయ్య



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: గ్రామాల్లో అభివృద్ధి కమిటీ సభ్యులు, కాంట్రాక్టర్లు చేసిన పనులకు సకాలంలో బిల్లులు చేయకుండా, అభివృద్ధి పనులను ఆటంకపరిచే అధికారులను ఉపేక్షించేది లేదని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరావుంయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశపహాలలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశ్నించారు. ఈ సమావేశానికి పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలో కొంతమంది అధికారులు ప్రతిపక్ష నాయకులు అభివృద్ధి పనులు జరగకుండా అడ్డు తగులుతున్నారని అలాంటి వారిపై సంబంధిత ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం, మండల ప్రజా పరిషత్ సాధారణ నిధులు, గడపగడపకు మన ప్రభుత్వం పథకం కింద విడుదలైన గ్రాంటు పనులను డిసెంబరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న అధికారు లు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహణలో అభివృద్ధి కమిటీ సభ్యులకు తమ వంతు సహకారం అందించి అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా తన వంతు సహకారం అందించాలన్నారు. మండలంలో ప్రతిరోజు ఎంపీడీవో, ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి గ్రామాన్ని సందర్శించి పారిశుధ్యం అభివృ ద్ధిపై నివేదిక ఇవ్వాలని కోరారు. చేబ్రోలు నుండి ఎల్లలూరు వరకు రోడ్డు కు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లు, పిచ్చి చెట్లు తొలగించాలని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు అభివృద్ధి పనులపై శ్రద్ధ చూపిం చాలని కోరారు. గ్రామ సర్పంచులకు సహకరిం చని పంచాయతీ కార్యదర్శులపై సంబంధిత ఉన్నత అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తా మని చెప్పారు. కొంతమంది అధికారులు నిబంధన లకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు చేసిన పనులుపై జీఎస్టీ వేస్తున్నారని, వారిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా మని ఆయన హెచ్చరించారు. సమా వేశంలో ఎంపీపీ భవనం పద్మలీల మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనులు చేయటం ద్వారా అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. సర్పంచులు ఎంపీటీసీలకు అధికారులు సహకరించాలని ఆమె కోరారు. మండల వ్యవసాయ అధికారి దేగల వెంకటరామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా ప్రత్యేకంగా రూ 50 వేలు, గ్రూపు ద్వారా రెండున్నర లక్ష నుండి 5 లక్షల వరకు రుణ సహాయం అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో తనకి ఎంపీడీవో ఎ. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యం లోపించకుండా నిరంతరం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇకనుండి గ్రామాల వారీగా అధికారుల పరిశీలన పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధి ,పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, వ్యవసాయ శాఖ జిల్లా డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, మండల ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య, మండల ఎలక్ట్రిసిటీ ఏఈ వెంకటనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేశ్వరరావు, ఏపీఎం గోపి, పొన్నూరు సిహెచ్సి సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేష్మ, ఇరిగేషన్ ఏ ఈ శిరీష, అర్టికల్చర్ ఆఫీసర్ పి ఉష,తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేక గిలగిలా కొట్టుకుంటున్న నరేంద్ర




పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరులో అభివృద్ధికి పట్టం కట్టి నాలుగున్నర యేళ్ళు అయ్యిందని, ప్రతిపక్ష నేతల గుండెల్లో గుబులు మొదలైందని స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం జిబిసిరోడ్డు వద్ద పొన్నూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15న జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయాన్ని చూసి ఓర్వలేక తన ఉనికి కోసం పాట్లుధూళిపాళ్ల నరేంద్ర గిలగిల కొట్టుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు . వారం రోజుల్లో పొన్నూరు జిబిసి రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు ప్రారంభించి పట్టణం రూపు రేఖలు మార్చి సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు.పట్టణం అభివృద్ధిని చూసి ఓర్వలేక నరేంద్ర బాధ చూస్తే వర్ణనాతీతం అన్నారు. ప్రభుత్వంపై బురద జల్లి నరేంద్ర తన స్వలాభం, ఉనికి కోసం దోబూచులాడుతున్న వైనం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ధూళిపాళ్ల నరేంద్ర ప్రెస్ మీట్లు పెట్టి విధ్వంసానికి 100 రోజులు అంటూ తన పార్టీ అనుచరులతో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. భవన యజమానులకు అన్యాయం జరిగిందంటాడు ..ఇదెక్కడివిడ్డూరం అని ఆయన పేర్కొన్నారు. 1993లోనే చేయాల్సిన రోడ్డు వైండింగ్‌ను పొన్నూరు అభివృద్ధికి ఆటంక పడుతూ, తన స్వార్థం కోసం భవన యజమానుల దగ్గర నుండి కోట్లాది రూపాయల అక్రమ వసూలు కోసం గత ప్రభుత్వ టీడీపీ హయాంలోనే తాను చేయాల్సిన పని చేయకుండా పొన్నూరు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన పరిస్థితి కనిపిస్తుందన్నారు. పరిహారం, ప్రజా మోదం అంటూ నీతులు చెప్తూ పగటి వేషగాడిలా మాట్లాడటం సబబు కాదు నరేంద్రా.. అని ఆయన వ్యాఖ్యానించారు. గత 25 సంవత్సరాలుగా మీరు చేయలేని అభివృద్ధి జగన్మోహన్ రెడ్డిపాలనలో మేము చేసి చూపిస్తుంటే ఓర్వలేక పచ్చటి విషంతో కూడిన కుళ్ళు.. కుతంత్రాలతో.. మీరు చేసే దృష్ప్రచార రాజకీయాలు చేయటం మీ టిడిపికే చెల్లిందని విమర్శించారు. 25 సంవత్సరాలు చేతకాని పాలన చేసిన చవట దద్దమ్మ ధూళిపాళ్ల కాదా? విధ్వంసకర, భయానక రాజకీయానికి కేరాఫ్ ధూళిపాళ్ల అనేది జగమెరిగిన సత్యం అన్నారు. మీరు చెప్పే నీతులు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని. గత టిడిపి ప్రభుత్వ హయాంలో పొన్నూరు కి నరేంద్ర చేసింది ఏమీ లేదన్న భవన యజమానులు వారి మాటల్లోనే చెప్పారన్నారు. టిడిఆ ర్ బాండ్లు వెబ్సైట్లో కల్పించకుం డా చేశారని, ఇలాంటి నీచమైన పనులకు పాల్పడిన వ్యక్తులు ఇతరులపై అవాకులు, చవాకులు పేలుతూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటు న్నారని ఎద్దేవా చేశారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న కాలంలో తగిన బుద్ధి చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు. ఇక నైనా అబద్దాల ప్రచారాలు మానుకొని నియో జకవర్గ అభివృద్ధికి పాటుపడాలని నరేంద్రకు ఎమ్మెల్యే రోశయ్య హితవు పలికారు. ఈ సమా వేశంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, స్టేట్ మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ సైపుల్ల, స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, శ్రీ సహస్ర లింగేశ్వర దేవస్థానం చైర్మన్ నాగ సూర్య ప్రతాప్ కుమార్, పట్టణ, మండల వైసీపీ అధ్యక్షులు ఎంఏ మొహమ్మ ద్, రుద్రపాటి ఆదిశేషు, అంజు మన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మాము, వట్టిప్రోలు రంగారావు, బొద్దులూరి రంగారావు, మోపర్తి ప్రమీల, గోపిశెట్టి వాసు, వేముల మూర్తి రాజు, ఇందేటి వెంకటసు బ్బయ్య, డి గోపి భవన యజమా నులు పిడుగు వెంకటరమణ మూర్తి, అన్నవరపు కృష్ణ, అన్నవరపు నరసింహా రావు లతోపాటు సర్పంచులు ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న కోవెలమూడి రవీంద్ర



గుంటూరు, మేజర్ న్యూస్ : నగరంలోని 32వ డివిజన్ బ్రాడీపేలో శుక్రవారం గ్యార్మీ వేడుకలను స్థానిక టీడీపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) హాజరయ్యి జెండాచెట్టు వద్ద వుంచిన గ్యార్మీ షరీఫ్ జెండాలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దువ్వా చేపట్టారు.అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసిలకులు సింహాద్రి కనకాచారి, హుస్సేన్, మస్తాన్ వలి, బుడ్డా తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు



తాడికొండ మేజర్ న్యూస్ : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామంలోని బేడ బుడగ జంగాలు కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహిం చడం జరిగినది ఈ కార్యక్రమం దళిత బహుజన రిసోర్సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ కూరపాటి నిర్మల అధ్యక్షతన వహించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని చిన్నతనంలోనే హింసకు గురి కాకూడదని పిల్లలకు ఉన్నటువంటి చట్టాల గురించి తెలియజేశారు స్కూల్ హెచ్ఎం శైలజ మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి పిల్లలకు వారి యొక్క హక్కుల గురించి తెలియజేయాలని వారి యొక్క తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని ఆడపిల్లలని వివక్ష చూపకుండా వారికి విద్య హక్కు గురించి తెలియజేయడం ,విద్యా హక్కు చట్టం, పోక్సో చట్టం, గురించి మాట్లాడుతూ పిల్లలు అందరూ బడి బైట పనులకు కాకుండా లోపల చదువుకోవాలి. బాలల అక్రమ రవాణా గురించి పిల్లలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో ర్యాలీ నిర్వ హించడం జరిగింది. ఈ ర్యాలీకి అంగన్వాడి టీచర్ రత్నకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకాయమ్మ, పాఠశాల సిబ్బంది మరియు సచివా లయ సిబ్బంది పాల్గోన్నారు.

# వైకాపా ప్రభుత్వానికి విధ్వంసమే గాని అభివృద్ధి చేతకాదు : ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: వైకాపా ప్రభుత్వానికి, ఆపార్టీ నాయకులకు విధ్వంసం తప్ప అభివృద్ధి చేతకాదని, రాష్ట్రంలో విధ్వంసం సృష్టించేందుకే జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని, ఆయన బాటలో పొన్నూరు యంయల్ ఏ కిలారు వెంకట రోశయ్య పయనిస్తున్నారనేందుకు సజీవ సాక్ష్యం పొన్నూరులోని జిబిసి రోడ్డులో జరిగిన విధ్వంసం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ధ్వజమెత్తారు. పొన్నూరులో ప్రధాన రహదారి అయిన జిబిసి రోడ్డులో ఆక్రమణల తొలగింపు పేరుతో రాత్రికి రాత్రి మైకులో ప్రకటించి కూల్చివేసి నష్టపరిహారం చెల్లించకుండా ఇబ్బందుల పాలు చేసి నేటికీ వందరోజులు అయిన సందర్భంగా శుక్రవారం తెలుగుదేశం, జనసేన పార్టీలు సంయుక్తంగా నిర్వహించిన 'విధ్వంసానికి శతదినోత్సవం' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పొన్నూరులో జిబిసి రోడ్డు అభివృద్ధి ప్రతిపాదన సుదీర్ఘ కాలంగా ఉందని, టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు అభివృద్ధి కార్యక్రమం చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లామని అందులో భాగంగా భాదితులకు నష్టపరిహారం కింద ఇరవై కోట్లకు పైగా నిధులు రాష్ట్రప్రభుత్వం నుంచి సాధించి పురపాకశాఖ ఎకౌంట్లో జమచేయటం జరిగిందని, బాధితుల ఆకాంక్ష మేరకు వారికి నష్టపరిహారాన్ని నగదు రూపేణా అందజేసేందుకు నిర్ణయం జరిగి పనులు ప్రారంభించే దశలో రాష్టంలో ప్రభుత్వం మారి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పారు. గత నాలుగున్నర ఏళ్లుగా మొద్దు నిద్రపోయిన కిలారి వెంకట రోశయ్య ఆక్రమణ తొలగింపు పేరుతో అభాగ్యుల జీవితాలలో చీకట్లు నింపారని, మాయమాటలతో మభ్యపెట్టి తాను, తనతో ఉన్న



వైకాపా నాయకులు అక్రమంగా ఆక్రమణలు తొలగించిన మట్టి, రాళ్లను అమ్మి సొమ్ము చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ఆస్తులు పోగొట్టుకున్న అభాగ్యుల గోడు పట్టించుకొనే దిక్కు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అభాధితుల పక్షాన పోరాడుతుందని, ఇప్పుడు జనసేన కూడా కలిసివచ్చి ప్రజల పక్షాన సంయుక్తంగా పోరాడుతున్న నేపథ్యాన్ని నేడు చూస్తున్నామని చెప్పారు. భాదితులకు న్యాయం జరిగేవరకు తమ పోరాటం ఆగదని నొక్కి వక్కాణించారు. ఈ దుర్మార్గమైన కార్యక్రమంలో భాగస్వాములైన వారు ఎంతటి వారైనా వారిని వదిలిపెట్టేదేలేదని, కళ్ళుమూసుకొని చట్టాలని ధిక్కరించి భాదితులకు అన్యాయం చేసిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. భాదితుల పక్షాన తాము ముందుండి పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారికి భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తన పాలనను ప్రజావేదికను కూల్చడంతో ప్రారంభించారని ఆయనబాటలో ఆపార్టీ యం యల్ ఏ లు, మంత్రులు పయనిస్తున్నారని చెప్పారు. గత కొంతకాలంగా పకృతి వనరులు, ప్రభుత్వ నిధులు, దోచిన స్థానిక శాసనసభ్యుడు తనసీటుకూ ఎసరు వచ్చిన తరువాత తాను శాశ్వతంగా గుర్తుఉండా లంటే ఆక్రమణలు తొలగించాలని రాత్రికి రాత్రి ఈ కార్యక్రమం చేపట్టి భాదితుల నోటమట్టికొట్టారని అన్నారు. ఈయన కిలారు వెంకట రోశయ్య కాదని కిలాడి వెంకట రోశయ్యగా రూపాంతరం చెందిన ట్లు స్థానికులు చెప్పుకుంటు న్నారని తెలిపారు. పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రా ణం మార్కండేయ బాబు మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక రాష్ట్రంలో విధ్వంస పాలన కొనసాగుతుందని చెప్పారు. పొన్నూరు పట్టణంలో రోడ్డు విస్తరణ పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో హడావిడిగా పోలీసులను అధికారులను అడ్డుపెట్టుకొని రోడ్ల విస్తరణ చేపట్టారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక కూల్చివేతలతో పరిపాలన మొదలు పెట్టిందన్నారు. పొన్నూరు పట్టణంలోని జి బి సి రోడ్‌లో రోడ్డు విస్తరణ పనుల పేరుతో కూల్చివేతలు చేపట్టారు.రాబోయే రోజుల్లో టిడిపి జనసేన పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుంది. భవన యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తుంటే స్థానిక శాసనసభ్యుడు వికటాట్టహాసం చేస్తున్నాడని విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి అన్యాయాలు జరుగకుండా తెలుగుదేశం, జనసేన కలిసి పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల మండల అధ్యక్షులు, వివిధ విభాగాల కమిటీ నాయకులు, కార్యకర్తలు, భాదితులు పాల్గొన్నారు.

# విద్యార్ధులకు పుస్తక పఠనంతో జ్ఞాపక శక్తి పెరుగుతుంది



పెదకాకాని మేజర్ న్యూస్ : విద్యార్థులు విధిగా పుస్తక పఠనం చేయాలని దీంతో విద్యార్థులలో జ్ఞాపకశక్తి మెరుగవుతుందని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు తెలిపారు56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రచయితలు కవి సమ్మేళనం సెమినార్లను కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 11:00గంటలకు గ్రంథాలయాధికారి వేముల విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగినది. పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొప్పురావుర ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు గారు, రాజేశ్వరి టీచర్ గారు,తెలుగు ఉపాధ్యాయురాలు భవాని గారు, శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు పెదకాకాని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కొప్పూరి భాస్కర రావు గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు జూనియర్స్ కు సేవ్ వాటర్ స్టాప్ పొల్యూషన్, సీనియర్స్ కు స్వాతంత్ర సమరయోధుల ముఖ చిత్రాలను అనే అంశం పై చిత్రలేఖన%శీ% పోటీలను నిర్వహించడం జరిగినది .ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు గారు విద్యార్థులు కు గ్రంథాలయాల ఆవశక్యత గురించి విద్యార్థులుకు వివరించారు.తెలుగు టీచర్ గురవయ్య గారు మాట్లాడుతూ ఆధునిక కవులు,ప్రాచీన కవులు గురించి ప్రముఖ కవులు నన్నయ తిక్కయ్య మొదలగు కవులు గురించి వారి రచనలగురించి విద్యార్థులు కు వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ నిర్మల గారు,తెలుగు టీచర్ సాంబశివరావు గారు పాల్గొన్నారు. ఆయా పోటీలో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు 20వ తేదీన జరిగే కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల గ్రామాలలో శుక్రవారం నాగుల చవితి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు మహిళలు జరుపుకున్నారు. హిందూ సాంప్రదాయంలో నాగపంచమి నాగుల చవితి వేడుకలను ప్రత్యేక కార్తీక్ మాసంలో పౌర్ణమి ముందు వచ్చే చవతి రోజున ఈ పండుగను జరుపుకుంటూ ఉంటారు. అటువంటి చవితి పండుగ. రోజు ను శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు తెల్లవారుజాము నుండి పుట్టల వద్దకు భక్తులు మహిళలు చేరుకుని స్వామివారికి పుష్పాలు చందనంతో అలంకరించి పూజలు చేశారు. పుట్టలో పాలు పోసి చిమ్మిరి ధూప దీప నైవేద్య తాంబూలాలు కర్పూర హారతులు సమర్పించి తమ భక్తుని చాటుకున్నారు. వచ్చిన భక్తులకు నిర్వహ.కులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. దుగ్గిరాల మండలంలోని దుగ్గిరాల ఈమని, రేవేంద్రపాడు, గొడవర్రు ,చిలువూరు పేరుగులపూడి, చింతలపూడి ,కేఆర్ కొండూరు, మంచికలపూడి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ఉన్న పుట్టల వద్ద వద్ద మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నాగుల చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొన్నిచోట్ల మహిళలు భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఏది ఏమైనా శుక్రవారం నాగుల చవితి పండుగను మండలంలోని భక్తులు మహిళలు అత్యంత ఘనంగా. జరుపుకోవడం విశేషం.

# శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే రోశయ్య ప్రత్యేక పూజలు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: నాగుల చవితి సందర్భంగా కట్టెంపూడి శ్రీ నాగేంద్ర స్వామి వారి (పుట్ట ) ఆలయంలో శుక్రవారం పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా భక్తులు పొన్నూరు పరిసర ప్రాంతాల నుండి తరలివచ్చి శ్రీ నాగేంద్ర స్వామి వారి పుట్ట ఆలయంలో పూజలు అర్చనలు చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోశయ్య నియోజకవర్గ ప్రజలకు నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేశారు .భక్తులు పొంగళ్ళు చేసి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు అర్చక స్వాములు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు .అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పొన్నూరు స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో "నాగులచవితి" పండుగ సందడి



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: కార్తీక శుద్ధ చవితి రోజున నాగులచవితి పండుగను పురస్కరించుకుని కుటుంబ సమేతంగా పుట్టలో పాలు పోసి ఘనంగా జరుపుకున్నారు.శుక్రవారం తెల్లవారుఝాము నుంచే భక్తుల కోలాహలం నెలకొంది. నాగులచవితికి నాగన్న... స్నానం సంధ్యలు నాగన్న... పువ్వులు పడగలు నాగన్న... మడిబట్టలతో నాగన్న... అంటూ నాగుల చవితి పండుగను నియమ నిష్ఠలతో, పుట్టలో పాలుపోసి ఉపవాసవ్రతాలు ఆచరించారు. నగరంలోని పాత గుంటూరు,సుద్దపల్లి డొంక,శ్రీ రామనామ క్షేత్రం,ఆకులవారి తోట,అమరావతి రోడ్డు,శ్యామలానగర్, ఏటీ.అగ్రహారం తదితర ప్రాంతాల్లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాలు,నాగేంద్రుని పుట్టలు వద్ద భక్తులు బారులు తీరారు.స్త్రీలకు సౌభాగ్యం,ఆయురారోగ్యాలు ప్రసాదించమని,సంతానం లేని వారు సంతాన ప్రాప్తి కోసం,నాగ దోషంతో వివాహం ఆలస్యమవుతున్నవారు ఈ రోజున నాగేంద్ర స్వామిని త్రికరణ శుద్ధిగా కొలిచి తమను ఆశీర్వదించమని వేడుకుంటారు.ఆవుపాలు,చలిమిడి,వడపప్పు,అరటి పండ్లు సమర్పించి భక్తి శ్రద్ధలతో నాగేంద్రునికి పసుపు కుంకమలతో పూజలు నిర్వహించారు.

## వైభవంగా అయోధ్య రాముని అక్షింతల కలశం ఊరేగింపు



వినుకొండ మేజర్‌న్యూస్:మానవజాతికే ఆదర్శమూర్తి శ్రీరామచంద్రుని దేవాలయం అయోధ్యలో గొప్పగా నిర్మాణం అవుతూ జనవరిలో జరగనున్న ప్రతిష్టని పురస్కరించుకొని అయోధ్య నుండి బాల రాముని అర్చించిన పవిత్ర అక్షింతలు దేశంలోని అన్ని ప్రాంతాల భక్తులకు అందే విధంగా, శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ వారి యోజన అనుసరించి వినుకొండకూ చేరినవి. ఆ పవిత్ర అక్షింతలతో కూడిన కలశాన్ని .. మంగళ వాయిద్యాలతో, ఊరేగింపుగా, శ్రీరాముని భజనల మధ్య శ్రీ రంగనాయక స్వామి దేవస్థానం నుండి .. మెయిన్ బజార్, బోసు బొమ్మ సెంటరు, కోదండ రామాలయం, శివయ్య స్తూపంసెంటర్ మీదుగా కొత్తపేట, శ్రీపట్టాభి రామాలయం చేర్చారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్ మాట్లాడుతూ ఈ పవిత్ర కలశాన్ని కొద్దిరోజులు పాటు ఆలయంలో స్వామివారి చెంత ఉంచి, విశేష పూజలు భజనలతో అర్చించితదుపరి ప్రణాళికా బద్ధంగా ఆ పవిత్ర అక్షింతలను వివిధ గ్రామాల మరియు పట్టణాలలోని భక్తులకు ప్రతి ఇంటికీ స్వామివారి ఆశీస్సులు అందాలని పంపడం జరుగుతుందని తెలియజేశారు. ఊరేగింపు తదుపరి భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

ఈ కార్యక్రమంలో భక్తులు, హిందూ బంధువులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, జిల్లా మహిళా ప్రముక్ రాజేశ్వరి, కొలిశెట్టి సుబ్బారావు, మిత్తింటి కృష్ణాంజనే యులు, గట్టుపల్లి కాశి, గజవల్లి నాగపవన్, ఉమ్మడిశెట్టి మల్లికార్జున, గుడిపాటి బాల రావు, కోటా ప్రకాష్, నాగాచారి, రాచర్ల ప్రసాద్, కంచర్ల భద్రయ్య, ఖజ్జాయం సుబ్బారావు, రాజేష్ తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆలోచించి ఓటేస్తే మంత్రి రజిని లాంటి వారి బాధలుండవు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ఓటేసేటపప్పుడే ఎవరికి వేస్తున్నారో, వాళ్లు స్థానికంగా ఉండి ప్రజాసమస్యలు, బాధలు, పట్టించుకుంటారో లేదో ఆలోచించుకోకపోతే మంత్రి రజిని లాంటి వారితో అవస్థలు పడాల్సి వస్తుందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పనిచేసే వ్యక్తిని కాదని, స్థానికంగా ఉండని, స్థానిక పరిస్థితులపై కనీసం అవగాహన లేని వారిని ఎన్నుకుంటే ఏమవుతుందో చిలకలూరిపేట నియోజకవర్గంలో పరిస్థితులే నిదర్శమని ప్రత్తిపాటి చెప్పారు. చిలకలూరిపేట 29వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో పలు కుటుంబాలు వైకాపా నుంచి తెదేపాలో చేరాయి. వైకాపా నాయకురాలు షేక్ ఫాతిమా ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన 10 కుటుంబాలు ప్రత్తిపాటి సమక్షంలో తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. వైకాపా, స్థానిక మంత్రి విడదల రజిని తీరు నచ్చక.. పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలనే సంకల్పంతోనే తెదేపాలో చేరినట్లు వారంతా చెప్పారు. వారికి కండువాలు కప్పి ప్రత్తిపాటి తెదేపా లోకి ఆహ్వానించారు. మంత్రి విడదల రజిని పని తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిత్యం అందుబాటులో ఉండి పనిచేసే తనకు ఓట్లేయకుండా మొహం కూడా తెలియని ఆమెను గెలిపిస్తే ఇప్పుడు ఎవరికీ దొరకడం లేదని.. పైగా అన్నింటిలో విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతున్నా రన్నారు. ఈ రాష్ట్రంలో అత్యంత ధనవంతులు కావాలనే తమ కోరికగా మంత్రి రజిని, ఆమె కుటుంబసభ్యులే చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇసుక, మట్టి, గ్రానైట్, బియ్యం, కేబుల్ ద్వారా మంత్రి రజిని నెలనెలా కోట్లు దండు కుంటున్నారని ఆరోపించారు.

ఏదైనా ప్లాన్‌కు అనుమతులు రావా లంటే ఆమె నుంచి ఫోన్ రావాల్సిన దుస్థితి చిలకలూరిపేటకు దాపురించిందని మండి పడ్డారు. చిలకలూరిపేట మొత్తాన్ని విడదల రజిని కుటుంబమే దోచేసిందని... కోటప్పకొండ, చీరాలకు వెళ్లే రహదారుల్లో భూములన్నీ కొట్టేశారని విమర్శించారు. పట్టణంలో ఖాళీగా ఉన్న భూముల్లో బోర్డులు పెట్టడం.. ఉన్నవారిని ఖాళీ చేయిండమే పనిగా పెట్టుకున్నా రన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేద్దామని వెళ్లినా తీసుకోవట్లేదని.. ఆమె నుంచి ఫోన్ వస్తేనే పోలీసులు స్పందిస్తున్నారని ఇంత దుర్మార్గపు పరిస్థితుల్లో చిలకలూరిపేట ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలు తీరాలంటే పనిచేసే వారికి ఓట్లేసి గెలిపించాలన్నారు.

తెదేపా మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, ఎన్నికలకు ఇంకా 6నెలల సమయం ఉండగానే భారీ చేరికలే వైకాపా పాలనపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు సంకేతమని ప్రత్తిపాటి అన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే

పెదకూరపాడు మేజర్ న్యూస్: అచ్చంపేట మండల పరిధిలోని చిగురుపాడు, నిండుజర్ల గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని పెద్దకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారాన్ని చేపట్టి టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను గ్రామస్తులకు వివరించారు. భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుని సీఎంను చేయాలని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందని ప్రజలకు వివరించారు. చంద్రబాబు ఇప్పటికే ప్రకటించిన మినీ మేనిఫెస్టోను తప్పకుండా



అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు అచ్చంపేట మండలం టిడిపి అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం నల్ల మేకల వెంకటేశ్వర్లు ఆయా గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

మాచర్ల, మేజర్‌న్యూస్:పట్టణంలోని శ్రీశైలం రోడ్డు నందు గల హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దేవాలయం నందు శుక్రవారం పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన దేవాలయలలో శబరిమల అయ్యప్పస్వామి ఆలయం ఒకటి, ఈ సందర్భంగా మండలపూజ, మెట్ల పూజ, మకర సంక్రాంతి పూజల కొరకు, శబరిమలై అయ్యప్ప స్వామి వారి ఆలయన్ని గురువారం తెరిచిన సందర్భంగా మాచర్ల పట్టణంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి వారి ఆలయంలో పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి తెల్లవారు జామున పంచామృత అభిషేకాలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అలయ కమిటీ సభ్యులు, స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

వినుకొండ మేజర్‌న్యూస్:తిమ్మాయపాలెం రోడ్డులోనీ బొప్పూడి నాగేశ్వరరావు హాస్పటల్ ఎదురు నాగమయ్య పుట్ట వద్ద నాగుల చవితి వేడుకలునిర్వహించారు. వేకువ జామున్ నుండే ప్రారంభమయ్యా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వైభవ్వేతంగా కనుల పండగగా నిర్వహించారు. ఈ వేడుకలను 15వ వార్డు టిడిపి ప్రెసిడెంట్ బత్తుల వెంకటరావు మరియు శివరామకృష్ణ మాదాల వెంకట సాయి మారుతి మెడికల్ వారి ఆధ్వర్యంలో నాగుల చవతి పండగ వేడుకలు పర్యవేక్షణలో పెద్ద ఎత్తున పాల్గొన్న



భక్తులకి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జెవిడి నిధుల విడుదలకు జాయింట్ అకౌంట్స్ నిబంధనను వాయిదా వేయాలి

### ఎస్ఎఫ్ఎస్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు రాజు

మాచర్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు అందించే విద్యాదీవెన, వసతి దీవెన నిధుల విడుదలకు జాయింట్ అకౌంట్ నిబంధన తల్లితండ్రులను, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఉందని, సదరు నిబంధనను వచ్చే ఏడాది నుండి అమలు చేయాలని ఎస్.ఎఫ్.ఐ పల్నారు జిల్లా అధ్యక్షులు రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాజు విలేఖరులతో మాట్లాడుతూ విద్యా సంవత్సరం మధ్యలో నిబంధనలు పెట్టటం సరైనది కాదన్నారు. తల్లితండ్రులు ఒకచోట, విద్యార్థులు మరొక చోట ఉంటారని తెలిపారు. ఆయా



పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులను అకౌంట్స్ పేరిట తిప్పటం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం దగ్గరలోని విద్యార్థులు ఇళ్ళకు వచ్చి బ్యాంక్‌లో అకౌంట్స్ కోసం దరఖాస్తులు ఇస్తే 4 రోజులు దాటినా అకౌంట్స్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ నెల 28న జెవిడి నిధులు విడుదల చేస్తామని ఒక ప్రక్కన ప్రభుత్వం ప్రకటన కూడా చేసిందన్నారు. – ప్రభుత్వం అతి తక్కువ సమయం ఇచ్చినట్లు రాజు వివరించారు. జాయింట్ అకౌంట్స్కు చెందిన సమాచారం ఇప్పటికీ ఎక్కువమంది విద్యార్థులకు తెలియదన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు ఈ నెల 20వ తేదీలోగా ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు. లేదా ఫోన్ ద్వారా సంప్రదించగలరు.

1. నరసరావుపేట 2. నరసరావుపేట కలెక్టరేట్
3. బెల్లంకొండ 4. కారంపూడి రూరల్
5. ముప్పాళ్ళ 6. గురజాల రూరల్

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం, శశి కాంప్లెక్సు,
2వ అంతస్తు, సిరి డెంటల్ హాస్పటల్ వద్ద, నరసరావుపేట.
సెల్ : 9849996624, 9985646999

# గడిచిన మూడు దశాబ్దాలలో జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు



మంగళగిరి మేజర్ న్యూస్: జర్నలిజంలో గడిచిన మూడు దశాబ్దాలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఐ అండ్ పిఆర్ జాయింట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవల్యూషన్ ఆఫ్ ప్రెస్ ఇన్ లాస్ట్ ఫ్యూ డికెట్స్ అనే అంశంపై కిరణ్ కుమార్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో న్యూస్ కు బదులుగా వ్యూస్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇది జర్నలిజానికి సరితూగదని కేవలం న్యూస్ కి జర్నలిజం, పత్రికలు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నా రు. జర్నలిజం అభివృద్ధిలో ఎంతో ప్రాముఖ్యత నెలకొందని సాంకేతికత పరమైన అంశాలలో దినదినాభివృద్ధి జరుగుతుందని వివరించారు. పత్రికలు, పాత్రికేయుల్లో కూడా అభివృద్ధిని అందిపుచ్చుకొని విస్తృత కృషి చేయాలని సూచించారు. గతంలో ఏదైనా వార్తలు రావా లంటే కేవలం పత్రికలలో మాత్రమే వచ్చేయని నేడు అది రూపాంతరం చెంది సోషల్ మీడి యా పేరిట తన స్వరూపాన్ని మార్చుకుంద న్నారు. దీంతో ప్రతి ఒక్కరు జర్నలిజం చేసే వీలును ఈ సాంకేతికత మార్పు కల్పించిందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తల న్నీ నిజమని నమ్మవద్దని వాటిని పరిశీలించిన తర్వాత మాత్రమే ప్రతి చర్య ఉండాలని సూచిం చారు. కొన్ని సందర్భాలలో చాలా సున్నిత అంశా లు కూడా భయభ్రాంతులకు గురి చేసే విధంగా సోషల్ మీడియా ఉంటుందని దానిని గమనించా ల్సిన అవసరం ఉన్న పాత్రికేయులకు, రాబోవు తరానికి ఎంతో అవసరం అన్నారు. డెవలప్మెంట్ జర్నలిజంలో ఎక్కువ స్కోపు ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రజా సంబంధాలు సమాచార సేకరణ విషయాలలో సంస్థల్లో పని చేసే ప్రజా సంబంధాల అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేవలం సంస్థ మనుగడకు వారు కృషి చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని వివరించారు. గడిచిన మూడు దశాబ్దాలలో జర్న లిజం రూపాంతరం దశ దిశల వ్యాప్తి చెందిందని భవిష్యత్తులో మరిన్ని మార్పులు వచ్చే అవకాశాలు లేకపోలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి. అనిత అధ్యక్షత వహించగా అధ్యాపకులు డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ కె. మధుబాబు, డాక్టర్ మాణిక్యరావు, అధ్యా పకులు పరిశోధకులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ దోపిడీతో ప్రజలపై భారాలు : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో 54 వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్, బ్యాంక్ కాలనీ ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోను స్థానిక టిడిపి నాయకులతో కలిసి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పేద మధ్యతరగతి కుటుంబాలపై పన్నుల బారాలతో అధిక చార్జీలు వేస్తూ ప్రజల నుండి దోపిడీపీ చేస్తున్నారని కరెంటు చార్జీలు 8 సార్లు పెంచి ప్రజలకు కరెంట్ షాక్ తగిలేలా చేశాడని ఆర్టీసీ చార్జీలు , పెట్రోల్ ధరలు, నిత్యవసర వస్తువులు అందుబాటులో లేవని ప్రజలు ఈ ప్రభుత్వంలో బతకడం కష్టంగా ఉందని వాపోతున్నారని కచ్చితంగా రాబోయే ఎలక్షన్లో ఈ సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపుతామని తెలియజేస్తున్నారని తెలు గుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అధిక ధరలను, పన్నుల బారాలను తగ్గిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యర్రగుండ్ల ఆనంద్, కార్పొరేటర్ ముప్పవరపు భారతి, అశోక్,చిట్టెం సింధు, గుంటి నరసిం హారావు, పీరా, సుభాని, నాగూర్, కొండూరు శ్యామ్, గంగుళూరి నవీన్, మహంకాలి నరసింహారావు, గుడిపల్లి వాణి,గోళ్ళ ప్రభాకర్, సత్యం, మౌలాబీ, వసిమ్, శ్రీను నాయక్, నాయుడు మధు,బం డారి రామకృష్ణ, వేంకటాద్రి, కొండలు, తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో ప్రగతి వెలుగులు

గుంటూరు, మేజర్ న్యూస్ : జీఎస్టీలో అద్భుత వసూళ్లు ఏపీలో ఏమీ జరగడంలేదు అంటూ జరుగుతున్న ప్రచారానికి సరైన జవాబు అన్నట్లుగా ఏకంగా కేంద్రమే ఏపీ ప్రగతి దారులు ఏమిటో స్పష్టంగా చెప్పేసింది. ఆంధ్రప్రదేశ్ లో పాలన గురించి బయట వారు చెబితేనే అర్థం చేసుకోవాల్సి వస్తోంది. ఎందుకంటే నిర్మాణాత్మకమైన ప్రతిపక్షం అయితే లేదు. మంచిని మంచిగా చూసి చెప్పే విశాలత్వం రాజకీయాల్లో కనిపించడంలేదు. ఏపీలో ఏమీ జరగడంలేదు అంటూ జరుగుతున్న ప్రచారానికి సరైన జవాబు అన్నట్లుగా ఏకంగా కేంద్రమే ఏపీ ప్రగతి దారులు ఏమిటో స్పష్టంగా చెప్పేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలుగా అగ్రగామిగా మారింది అంటూ కేంద్రమే ప్రకటించడం విశేషం. ఏపీ ఉత్పత్తి, వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో అద్భుతమైన వృద్ధిని సాధించింది అని నివేదికలు గణాంకాలు ఎప్పటికపుడు తెలియచేస్తున్నాయి. ఇక చూస్తే ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వసూళ్ళలో 12 శాతం వృద్ధి నమోదైందని కేంద్రం తాజాగా వివరించింది. అలాగే ఈ ఏడాది అంటే 2023 ఏప్రిల్ - సెప్టెంబర్ మధ్య 5 వేల 19 కోట్ల రూపాయలు వసూలైనట్లుగా పేర్కొనడం నిజంగా శుభ పరిణామంగా పేర్కొంటున్నారు. ఈ విషయాన్నికి ఎవరో చెప్పడం కాదు, సాక్షాత్తూ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారాం ఈ అంశాన్ని వెల్లడించారు. ఏపీ వివిధ రంగాలలో ప్రగతి సాధించింది అన్నది కూడా గణాంకాల ద్వారా రుజువు అయింది. ఏపీలో వివిధ రంగాల అభివృద్ధిని చూసినట్లు అయితే వాహన రంగంతో పాటు, సిమెంట్, బ్యాటరీ పరిశ్రమల రంగం కూడా మంచి పురోగతి సాధించడం వల్లనే అతి పెద్ద మొత్తాలలో జీఎస్టీ వసూలు అయినట్లుగా వాణిజ్య వర్గాలకు చెందిన గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఇవన్నీ ఇలా ఉంతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పెద్ద పీట వేయడం జరిగింది. దాంతో రాష్ట్రంలో టైర్స్, స్టీల్, ఇతర చిన్న మధ్యతరహా పరిశ్రమలు వరసబెట్టి ప్రారంభం అవుతున్నాయి అని అంటున్నారు. అంతే కాదు రాష్ట్రంలో శ్రీ సిటీలో ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ పరికరాలు విడి భాగాల తయారీ ఊపందుకుందని నివేదికలు తెలియచేస్తునాయి. అంతే కాదు ఏపీలో అతి పెద్ద నగరం అయిన విశాఖలోని ఫార్మా సిటీలో సైతం పలు పరిశ్రమలు ఉత్పత్తికి శ్రీకారం చుట్టడం వైసీపీ ప్రభుత్వ సారధ్యంలోనే జరిగింది. దీంతో చూసుకుంటే రాష్ట్రం మొత్తం మీద పారిశ్రామిక రంగంలో 50. 48 శాతం వృద్ధి నమోదైందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక రాష్ట్రంలో వ్యవసాయరంగంలో 63. 19 శాతం వృద్ధి నమోదైంది. ఇది నిజంగా మంచి పరిణామంగా భావిస్తున్నారు. వాస్తవానికి చూస్తే రెండేళ్ల పాటు కరోనా కారణంగా అనేక కీలక రంగాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. దాంతో ఏపీలో సైతం ఇబ్బందులు తలెత్తుతాయని అనుకుననయి. కానీ ఆంధ్రాలో ఉత్పత్తి, పారిశ్రామిక రంగాలు రెండంకెల వృద్ధిని నమోదు చేయడం అంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన కృషికి అచ్చమైన నిదర్శనంగానే భావించాల్సి ఉంటుంది. ఇక ఏపీ ప్రజల తలసరి ఆదాయం కూడా బాగా పెరిగింది. టీడీపీ పాలనలో రూ. 1, 60, 341 ఉండగా ప్రస్తుతం 2023 ఆర్థిక సంవత్సరంలో అది కాస్తా రూ. 2,19, 518కు చేరిందని గణాంకాలు తెలియచేస్తున్నాయి. దీంతో ఏపీ ప్రజల తలసరి ఆదాయంలో కూడా భారీ వృద్ధి నమోదైంది అని స్పష్టంగా తెలుస్తోంది. ఇలా కనుక చూస్తే ఏపీలోని అన్ని రంగాలూ ప్రగతిపథంలో పయనిస్తున్నాయని చెప్పక తప్పదు. దాంతో గతానికి భిన్నంగా ఏపీ పురోగతి సాధిస్తూ ఇతర రాష్ట్రాలకు సైతం అందని స్థాయిలో పరుగులు తీస్తోందని అంటున్నారు. వైసీపీ ప్రభుత్వం సమర్ధ పాలనకు ఇది నిదర్శనం అని అంటున్నారు. అదే విధంగా చూస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దార్శనికతకు ముందుచూపునకు కూడా తార్కాణం అని అంటున్నారు. ప్రభుత్వ పరంగా సక్రమమైన ప్రణాళికలను రచించడంతో పాటు వాటిని పూర్తి స్థాయిలో విజయవంతంగా అమలుచేయడం ద్వారానే వైసీపీ ప్రభుత్వం ఈ సక్సెస్ ని సాధించింది అని చెప్పాల్సి ఉంటుంది. ఏపీలఒ ఏ రంగాలలో అభివృద్ధికి ఆస్కారం ఉందని తెలుసుకుని వాటికి అనుగుణంగా ప్రోత్సహించండం వంటి చర్యల వల్లనే ఈ ప్రగతి సాధ్యమంది అని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఏది ఏమైనా వైసీపీ ప్రభుత్వ హయాంలో సమీకృత అభివృద్ధి సాధ్యపడింది, అలాగే సమగ్రమైన అభివృద్ధికి కూడా వీలు ఏర్పడింది అని అంటున్నారు. ఏపీని ప్రగతి బాటలో నడిపించడం ద్వారా ముఖ్యమంత్రి జగన్ తన సమర్ధతను పూర్తి స్థాయిలో చాటుకున్నారు అన్నది మాత్రం అందరి మాటగా ఉంది.

# రజక ఆత్మగౌరవమహాసభ పోస్టర్ ఆవిష్కరణ



తెనాలి, మేజర్ న్యూస్ : నవంబర26న నాగార్జున యూనీవర్సిటి ఎదురు ప్రాంగణంలో జరిగే "రజక ఆత్మగౌరవ సభ" ను విజయవంత చేయాలని రాష్ట్ర రజక సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు పాతపాటీ అంజిబాబు కోరారు. ఈమేర తెనాలి గంగానమ్మపేటలో పార్టీకార్యాలయంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ను కలసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రజకులను SC లలో చెర్చాలని దామాషా ప్రకారం చట్టసభల్లో సీట్ల కెటాయింపు తదితర సమస్యలపై సదస్సు నిర్వహించుచున్నామని పార్టీల ప్రమేయం లేకుండా హాజరు కావాలని తెనాలి పట్టణ రజక సంఘం అధ్యక్షులు పెసర్లంక రమణ కోరారు, ఈకార్యక్రమంలో కటెవరపు శంకర్ మల్లేశ్వరరావు గుంటూరు పూర్ణ రజక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ధూళిపాళ్ల నరేంద్ర పై హత్యాయత్నం కేసు




చేబ్రోలు, మేజర్ న్యూస్ : పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పై హత్యాయత్నం కేసు నమోదైంది. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం రంగాపురం వాసి ముసునూరి రాము ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 15వ తేదీన సంగం డెయిరీ వద్ద తమపై దాడి చేశారని ఫిర్యాదు చేశారు. పాల విక్రయానికి సంబంధించి బోనస్ 14 శాతం ఇవ్వలేదని రాము ఆందోళన వ్యక్తం చేశాడు. డెయిరీ వద్దకు మాట్లాడదామని పిలిచి దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దాడిలో తమ మూడు కార్లు ధ్వంసం అయ్యాయని ఫిర్యాదు చేశారు. కర్రలు, హాకీ స్టిక్స్తో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. రాము ఫిర్యాదు మేరకు చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు. ధూళిపాళ్ల నరేంద్రను 14 వ నిందితునిగా ఎఫ్ఐఆర్లో పోలీసులు పేర్కొన్నారు.

# డిశంబరు 4 నుండి 22 వరకూ సూర్యలంకలో ఇండియన్ ఎయిర్ ఫోర్సు ఆపరేషనల్ ట్రైనింగ్

గుంటూరు, మేజర్ న్యూస్ : బాపట్ల జిల్లా సూర్యలంకలో గల ఇండియన్ ఎయిర్ ఫోర్సు స్టేషన్ పరిధిలో డిశంబరు 4 నుండి 22 వరకూ సీవార్డు ఆర్టిలరీ ప్రాక్టీసు చట్టం 1949కు అనుగుణంగా ఆపరేషనల్ ట్రైనింగ్ నిర్వహణకు అనుమతిస్తూ రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ(పొలిటికల్)ముఖ్య కార్యదర్శి ఆర్.ముత్యాలరాజు జిఓ ఎంఎస్. నంబరు 111 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ఈవిషయాన్నిసూర్యలంక పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు గమనించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఎయిర్ ఫోర్సు ట్రైనింగ్ విన్యాసాలు డిశంబరు 4 నుండి 22 వరకూ ప్రతి రోజు ఉ.6గ నుండి రాత్రి 10 గంటల మధ్య జరుగు తాయి. సూర్యలంక ఎయిర్ ఫోర్సు స్టేషన్ ఫైరింగ్ పాయింట్ పరిధిలో 100 కిలో మీటర్ల పరిధి నుండి భూమిపై 25 కిలో మీటర్ల ఆపై ఎత్తున ఈఎయిర్ ఫోర్సు విన్యాసాలు జరుగుతాయి. ప్రతి రోజు మీట్ పై రెండు ఫైరింగులు నిర్వహించడం జరుగుతుంది. ఇందు నిమిత్తం సూర్యలంక ఎయిర్ ఫోర్సు స్టేషన్ వద్ద ఈనెల 29, 30 తేదీల్లో 6 నుండి 8 ఎయిర్ క్రాఫ్ట్ లను అందుబాటులో ఉంచేందుకు ఇండియన్ ఎయిర్ ఫోర్సు అధారిటీ ఏర్పాట్లు చేస్తోంది.